SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 171

కవిరాజ్ ఎన్ ఎన్ సేన్ వారి
* బసంత కుసుమ కాకరి రస *
కవిరాజ్ ఎన్ ఎన్ సేన్ & కంపెనీ
ప్రైవేట్ లిమిటెడ్
18/1 & 19 లోయర్ చిత్పూర్ రోడ్
కలకత్తా — 1

విజయవాడ, బుధవారం 22-9-1965 THE ANDHRA PATRIKA MORNING * * —4 పుటలు 8 పైసలు

నాథులావద్ద భారత్, చైనా సైనికుల మధ్య పరస్పరం కాల్పులు

సిక్కిం సరిహద్దుదాటి పెకింగ్ బలాలు ముందుకువచ్చినట్టు అధికారి వెల్లడి

లడఖ్‌లో, బారాహోతీ వద్ద విశేషంగా శత్రుసైన్యాలసమీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21 —

సిక్కిం టిబెట్ సరిహద్దులో 14500 అడుగుల ఎత్తుగల నాథులా ప్రాంతంలో చైనీయులు నేటి ఉదయం సాగించిన కాల్పులకు, భారతీయ సైనికులు ఎదురుకాల్పులు జరిపారని అధికార ప్రతినిధి ఇక్కడ ప్రకటించారు.

నేటి కాల్పుల సంఘటన చాలా చిన్నదైనప్పటికి, అది మరింత పెద్దది కాగలఅవకాశాలు వున్నాయని ఆయన అన్నారు.

1962 అక్టోబర్‌లో చైనా పెద్ద ఎత్తున భారత భూభాగంపై దాడి జరిపినప్పటి నుంచి ఉభయ దేశాల సైనికుల మధ్య కాల్పులు జరగడం ఇదే మొదటి సారి.

నేటి పోరాటంలో ఉభయ పక్షాలలోను ఎవరూ గాయ పడడంగాని, మరణించడం గాని జరగలేదని అధికార ప్రతినిధి చెప్పారు.

చైనీయులు సిక్కింలో, భారత భూభాగంలోనికి ప్రవేశించారా అని ప్రశ్నించగా ఆ ప్రాంతంలో నీటివాలు సరిహద్దుగా ఉన్నందువల్ల చైనీయులు ఎక్కడో ఒక చోట భారతి భూభాగంలోనికి ఒక వంద గజాలు మేరకు చొచ్చుకొని వచ్చి వుండవచ్చునని ఆయన జవాబిచ్చారు.

కాని భారతీయ గస్తీ దళాలు మాత్రం ఇటు సిక్కింలో గాని, అటు లడక్‌లో గాని సరిహద్దును దాటి చైనా భూభాగంలోనికి ప్రవేశించ లేదని మాత్రం తాను గట్టిగా చెప్పగలనని ఆయన అన్నారు.

చైనీయులు చిన్నరకం ఆయుధాలను ఉపయోగిస్తున్నారని ఆయన తెలిపారు.

చైనా, సిక్కిం ప్రాంతంలో తన సేనలను సరిహద్దు వరకూ తరలించినదని, ఒకచోట చైనా సైనికులు ఒక కంపెనీ పరిమాణంలోను, మరొక చోట ఒక బెటాలియన్ పరిమాణంలోను ఉన్నారని ఆయన చెప్పారు. మొత్తం మీద సిక్కింను ఆనుకొని ఉన్న టిబెట్ ప్రాంతంలో చైనీయులు "చెప్పుకో తగిన సంఖ్య"లో ఉన్నారని ఆయన అన్నారు.

ఉత్తర ప్రదేశ్‌కు అభిముఖంగా ఉన్న టిబెటన్ ప్రాంతంలోని, బారావోతీ వద్ద కూడా చైనా సైనికులు మోహరింపు కలరని, అయితే సిక్కిం సమీపంలో చైనా సేనల మోహరింపుకూ దీనికీ అసలు పోలికే లేదని ఆయన చెప్పారు.

చైనా సైనికులు, సిక్కిం టిబెట్ సరిహద్దుకు సమీపంలో గల స్థానాలను ముఖ్యంగా నాథులా, సేఖూలా చోలా కనుమల వద్ద గల స్థానాలను ఇంకా నిలుపుకొంటునే ఉన్నారని రక్షణ శాఖ కేంద్ర కార్యాలయానికి అందిన తాజా వార్తల వల్ల తెలియ వచ్చింది. చోలా, సేఖూలా కనుమలు నాథులాకు ఆగ్నేయంగా ఉన్నాయి.

చైనా సైనికులు సెప్టెంబరు 20వ తేదీన నాథులా ప్రాంతంలోని భారత విభూ స్థావరంపై త్రిముఖంగా కాల్పులు జరిపారు. అయితే భారతీయ దళాలు ఎదురు కాల్పులు జరుపలేదు.

లడక్ ప్రాంతంలో డెమ్‌చోక్, హాట్ స్ప్రింగ్స్, దౌలత్ బేగ్ ఓల్డీ సమీపంలో చైనా సైనికుల, శకటాల సంచలనం కన్పిస్తోంది. ఖుర్నాక్‌కోట, సిరిజాప్ ప్రాంతాలలో కూడా శకటాల సంచలనం దగ్గిచరమైనది. ఖుర్నాక్‌కోట, హాట్‌స్ప్రింగ్స్‌కు దక్షిణంగా 30 మైళ్ల దూరంలోనూ, సిరిజాప్ ప్రాంతం, చుషూల్‌కు ఈశాన్యంగా

(మిగతా 3 వ పేజీలో)

కూచ్ బీహార్ సరిహద్దులో పాక్ కాల్పులు

సిలిగురి (పశ్చిమబెంగాల్), సెప్టెంబర్ 21: కూచ్ బీహార్ జిల్లా సితాయ్ పోలీసుస్టేషన్‌లో గల బకతార్ సరిహద్దుల పొడువునా పాకిస్తాన్ సైన్యాలు నిన్న మధ్యాహ్నం కాల్పులు జరిపినట్లు నేడిక్కడ అధికార వర్గాలకు అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది. అరగంట సేపు కాల్పులు జరిగినట్లు ఆ వార్తలు పేర్కొన్నాయి.

పాకిస్తానీయుల కాల్పులవల్ల ప్రాణ,ఆస్తి నష్టం సంభవించినదీ లేనిదీ వెంటనే తెలియలేదు. కాల్పుల వివరాల కోసం వేచిఉన్నట్లు ఆ సమాచారం తెలుపుతున్నది.

ఉత్తర బెంగాల్ సరిహద్దు పొడవునా పాకిస్తాన్ భారీ ఎత్తున సైనిక సమీకరణ జరిపినట్లు ఈ సమాచారం ద్వారా తెలుస్తుంది. వారు సరిహద్దు పొడవునా కందకాలు త్రవ్వి, బంకర్లు నిర్మిస్తున్నారు.

ముఖ్య గమనిక

విమానముద్వారా పంపబడు ఆంధ్రపత్రిక ప్రతి 1 కి 25.9.65 తేదీనుండి ఈ క్రింద నుదహరించిన ప్రకారము చెల్లించవలసియుండును.

మామూలు దినములలో ప్రతి 1 కి 0—12 పై.
ఆదివారము దినములలో ప్రతి 1 కి 0—16 పై.

7, తంబుచెట్టి వీధి. మద్రాసు-1. } మేనేజరు, ఆంధ్రపత్రిక.



కరాచీలో అమెరికా సమాచార కేంద్రందగ్ధం

లాహోర్‌లో కాన్సులేట్ భవనం ధ్వంసం: మండలితీర్మానానికి పాకిస్తానీల వ్యతిరేకత

లాహోర్, సెప్టెంబర్ 21:

భారత్ పాకిస్తాన్‌ల పోరాటంపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి చేసిన తీర్మానానికి వ్యతిరేకంగా లాహోర్‌లోను కరాచీలోను నేడు దౌర్జన్య పూరితమైన ప్రదర్శనలు జరిగాయి.

లాహోర్‌లో నేడు వేలాది మంది ప్రదర్శకులు అమెరికా కాన్సులేట్ భవనం ముందు గుమికూడి భవనంపై రాళ్ళ వర్షాన్ని కురిపించి, అమెరికా జాతీయ పతాకాన్ని చించివేశారు.

విద్యార్థుల సంఘం, మరి రెండువర్గాలు ఈ ప్రదర్శనను నిర్వహించాయి. అమెరికా కాన్సుల్ కార్యాలయంపైన, అమెరికా సమాచార కేంద్రంపైన వారు దాడి జరిపారు. పోలీసు అధికారులు వచ్చి విజ్ఞప్తి చేసినమీదట వారు వెళ్ళిపోయారు.

అమెరికా, భారత్‌తోతాలూచీ పడుతున్నదన్న ఆరోపణతో కూడిన అట్టలను పుచ్చుకొని మూడు వర్గాల ప్రదర్శకులు కాన్సులేట్ ముందు గుమిగూడి అమెరికాకు, ఐక్యరాజ్య సమితికి, సోవియెట్ యూనియన్‌కు, బ్రిటన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అమెరికన్ కాన్సుల్ కారు అద్దాలను బద్దలు కొట్టారు.

మండలి తీర్మానానికి వ్యతిరేకంగా కరాచీలో కూడా విద్యార్థులు నేడు ప్రదర్శనలు జరిపి అమెరికా సమాచార కేంద్రం భవనానికి నిప్పంటించారు. కేంద్రంలోని ఫర్నిచర్‌ను తగులబెట్టారు. భవనంపై రాళ్ళవర్షాన్ని కురిపించారు.

శాస్త్రి - అయూబ్ సమావేశం

పాక్ విముఖత

మాస్కో, సెప్టెంబర్ 21 : సోవియట్ యూనియన్ ప్రతిపాదించిన 'శాస్త్రి అయూబ్' సమావేశానికి "సమితి కృషి ఫలితం తేలేవరకూ ఆగమని" చెపుతూ పాకిస్తాన్ నేడు తిరస్కరించింది.

జంట నగరాలలో కుంభ వృష్టి

మూడు వేల మంది నిరాశ్రయులు: 1500 గృహాలకు దెబ్బ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 21 : అది వారం సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుంభవర్షం వల్ల జంట నగరాలలోని పలు ప్రాంతాలలో సుమారు 3000 మంది ప్రజలు నిరాశ్రయులైనారు. మొత్తం 1500 లకుపైగా ఇళ్లు దెబ్బతిన్నాయి.

అంబర్‌పేట, లింగంపల్లి, ఖైరతాబాద్ ప్రాంతాలలో అధిక నష్టం వాటిల్లింది. అప్పర్‌సాగర్ పొంగి పొరలి అంబర్‌పేటలో 300 ఇళ్లు కొట్టుకొని పోయాయి.

నిరాశ్రయులకు పాటశాల భవనాలలో తాత్కాలిక వసతిని కల్పించారు.

మేయర్ శ్రీమతి పరోజినీదేవి పుల్లారెడ్డి, ఉపమేయర్ శ్రీ రహ్మత్ అలీ, కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ ప్రభృతులు వర్షానికి దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించారు. బాధితులకు 4000 దుప్పట్లను పంచి పెట్టడానికి కార్పొరేషన్ నిర్ణయించింది.

సికింద్రాబాద్ ఎస్ట్రాల వ్యాపారస్థుల సంఘం 200 దుప్పట్లను ఉచితంగా యివ్వడానికి నిశ్చయించింది.

భారీ వర్షాల వల్ల నిన్న మధ్యాహ్నం ఒక స్త్రీ మరణించింది.

వర్షాలవల్ల నష్టపడిన వారి సహాయార్థం 20 వేల రూపాయలను మంజూరు చేయడానికి మునిసిపల్ కార్పొరేషన్ నేడు నిర్ణయించింది.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ మెహతా మృతి పట్ల కార్పొరేషన్ తమ సంతాపాన్ని వ్యక్తం చేసింది.

'అప్రమత్తంగా వ్యవహరించాలి'

ప్రజలకు గవర్నర్ హెచ్చరిక

హైదరాబాద్, సెప్టెంబరు 21 : పాకిస్తాన్ ఒక వైపున భారత్‌పై శత్రుచర్యలను సాగిస్తుండగా మరొకవైపు చైనా నుంచి ముప్పు వాటిల్లిన ప్రమత్త పరిస్థితిలో తాజా పరిణామాల విషయమై ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టంధాముపిళ్లై హెచ్చరించారు.

శ్రీ ధాముపిళ్లై నిన్న సాయంకాలం రవీంద్ర భారతిలో న్యాయశాస్త్ర కళాశాల విద్యార్థుల సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ, భారత్ శాంతి కాముక దేశమని, ఇతరులతోపోరాడాలన్నవాంఛదానికిలేదనిఅన్నారు.

ప్రిన్సిపాల్ శ్రీ జి. సి. వి. సుబ్బారావు సభకు అధ్యక్షత వహించారు.

జలంధర్, లూధియానా, ఫిరోజ్‌పూర్ ప్రాంతాలపై పాక్ విమానాల దాడి

ఛండీఘర్, సెప్టెంబర్ 21

ఫిరోజ్‌పూర్, జలంధర్, లూధియానా జిల్లాలలోని కొన్ని పొరప్రాంతాలపై గతరాత్రి నేటి ఉదయం కూడా పాకిస్తాన్ విమానాలు బాంబులువేసి, గ్రామస్థుల ప్రాణాలను ఆస్తి పాస్తులను బలిగొన్నాయి.

పై విధ్వంసకర బాంబుల దాడుల ఫలితంగా కనీసం ఆరుగురు భారతీయ పౌరులు దుర్మరణం పొందారు. అందులో నాలుగు సంవత్సరాల వసిపాప వున్నది. 37 మంది గాయపడ్డారు.

అంతేగాక కొన్ని గృహాలు దగ్ధమైపోయాయి పశువులు నాశనమై పోయాయి.

గత రాత్రి ఫిరోజ్‌పూర్ జిల్లాలోని ఒక గ్రామంపై పాక్ విమానం వేసిన ఆరు బాంబుల ఫలితంగా ఒక వ్యక్తి మరణించాడనీ ముగ్గురు గాయపడ్డారని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. 8 ఇండ్లు పూర్తిగా నాశనమైపోయాయి

గాడిపూర్ గ్రామంలో పాకిస్తాన్ 7 బాంబులు వేసింది. 34 గురు గాయపడ్డారు. 4 సంవత్సరముల బిడ్డ మరణించింది. 6 ఇళ్లు నాశనమైపోయాయి. 8 దెబ్బతిన్నాయి.

నేటి ఉదయం జలంధర్—హోషియారాపూర్ రంగ గ్రామంలో పాకిస్తాన్ విచక్షణా రహిత బాంబులకు బలియై 4 గురు మరణించారు.

కంగన్ వాలా గ్రామప్రాంతంలో పొలాలపై చాలాబాంబులుపడి జొన్న పేరుశనగపంట నాశనమైంది.

ఆదాంపూర్ పోలీసు సర్కిల్‌లోని ధంధోర్ గ్రామంపై నేటి ప్రాంతఃకాలం పాక్ విమానాలు నిర్దాక్షిణ్యంగా వేసిన రెండు బాంబుల ఫలితంగా ఇరువురు పౌరులు మరణించారు. అని జలంధర్‌జిల్లా ప్రధాన కార్యాలయానికి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

భావల్‌నగర్ ప్రాంతంలో పాక్ సేనల మోహరింపు

జైపూర్, సెప్టెంబర్ 21—గంగానగర్ జిల్లాలోని కరన్‌పూర్ తహసీల్‌కు అభిముఖంగా, పశ్చిమ పాకిస్తాన్‌లో గల భావల్‌నగర్ ప్రాంతంలో పాకిస్తానీ దళాలు పెద్ద ఎత్తున మోహరించి వున్నట్లు అధికారవర్గాల వారు నేటిరాత్రి ఇక్కడ తెలియజేశారు.

న్యూయార్క్ పత్తి మార్కెట్

న్యూయార్క్, సెప్టెంబర్ 21 :

ప్రారంభం ధర	29.86
ముగింపు ధర	•

చైనా కొత్త ఆరోపణ: భారత్ తిరస్కృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 :

పశ్చిమరంగంలో "చైనా భూభాగంలో" వున్న దమ్‌ఛోక్ ప్రాంతంలోనికి భారత్ సేనలు చొచ్చుకొనివచ్చి, చైనా సివిల్ ఉద్యోగులపై కాల్పులు జరిపాయని ఆరోపిస్తూ చైనా తెలిపిన నిరసనను భారతప్రభుత్వం నిష్కర్షగా త్రోసిపుచ్చింది.

సెప్టెంబర్ 20 వ తేదీగల చైనా నిరసన ట్సాస్కార్ సమీపంలో భారతీయ సివిల్ లేఖకు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పోలీసు బందంపై పెద్ద యెత్తున కాల్పులు జరుపుతున్నట్లు, చొచ్చుకొనివచ్చి, చైనా సేనలే జరిపాయని పేర్కొన్నది.

భారత భూభాగంలోనికి

(చైనా లేఖ నిరసనలు 2వ పేజీలో)



గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. భాద్రపద బహు ద్వాదశి 1965 సం. సెప్టెంబరు 22 బుధవారం బుధ: ద్వాదశి: ప. 3—35; ఆ శ్రేష: సా. 4—40; వర్జ్యం: ప. 6—20 మొదలు 7—49 వరకు దు. 3—48 మొదలు 5—17 వరకు.

1965 సం. సెప్టెంబరు 23 గురువారం గురుని త్రయోదశి: ప. 1—3; మ ఘ. ప. 2—53; వర్జ్యం: రా. 10—25 మొదలు 11—55 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరుతెయివి యొనరించిన నరవర ఘనుప్రియము తన మనంబునకగు దా నొరులకు నవి సేయకునికి కథాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. భాద్రపద బహు ద్వాదశి బుధవారం

చైనా తిరస్కృతి

—:o:—

సిక్కిం సరిహద్దులలో సైనిక నిర్మాణాల విషయమై తాము పెట్టిన తిగాదాకు భారత దేశం ఇచ్చిన సమాధానాన్ని చైనా ప్రభుత్వం తిరస్కరించింది ఎమర్జెన్సీ పరిశీలన సూచనను తిరస్కరించింది ఇందులో పైకి అర్థం కనుపించదు ఎందుచేత నంటే యీ సూచనను ముందు చైనాయే చేసింది ఆ సూచననే భారత్ ఆమోదించింది ఎప్పుడో ఆ సూచనను చేయుగా ఇప్పుడు ఆమోదించడం ఏమిటని చైనా అడుగుతున్నది ఇది అర్థం లేని మాట

చైనాతో వ్యవహారంలంతా ఇట్లా అర్థం లేకుండా వున్నట్లే పైకి కన్పిస్తుంది కాని లోపల పెద్ద అర్థం వుంది అది చైనా ప్రభుత్వం కారణం, యుద్ధ ప్రయత్నం ఆ యుద్ధం తాను చేయవచ్చు; లేదా ఇతరులను ప్రోత్సహించి చేయించవచ్చు లావోస్ మొదలు వియత్నాం దాకా చైనా పద్ధతి ఇదే ఇప్పుడు అదే పద్ధతిని భారత్‌పై గూడా ప్రయోగించింది; ప్రయోగిస్తున్నది

అందువల్లనే చైనా ఇప్పుడు భారత్‌కు ఇచ్చిన శ్రీముఖం గడువును పొడిగించినా, సమితిలో అమెరికా ప్రతినిధి శ్రీ గోల్డ్‌బర్గ్ అన్నట్లు పరిస్థితి ప్రమాదభూయిష్ఠం అని అంతా అంగీకరించక తప్పదు. రక్షణ మంత్రి శ్రీ చవాన్ తిరుగేడియో ప్రసంగంలో ప్రమాదం సంగతి అతి స్పష్టంగా వివరించారు "మన సరిహద్దులలో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతున్నది చైనా యొక్క ఔద్ధత్య వైఖరి ఇందుకు కారణం మన ఉత్తర సరిహద్దులలో చైనా సైన్యాల మోహరింపుకూడా ఇందుకు కారణం

ఇట్లా చైనా ఇప్పుడు భారత్‌పై యుద్ధానికి కాలు దువ్వుతున్నది ఇది మాచి ప్రపంచంలో అగ్ర రాజ్యాలు చాలా ఆందోళన చెందుతున్నాయి వియత్నాం యుద్ధంలో ప్రవేశించలేదు గనుక, పాకిస్తాన్‌కోసం భారత్‌తో చైనా యుద్ధానికి తలపడకపోవచ్చునని కొందరు అంటూ వచ్చారు కాని అక్కడ ఏమీ చేయలేక తన ప్రతిష్ఠను కోల్పోవడమే ఇప్పుడు ఇక్కడ భారత దేశం సరిహద్దులలో చైనాను సాహసికి దుర్యలు అవరించడానికి ప్రోత్సహించి ఉండవచ్చు

ఇట్లా భారత దేశం సరిహద్దులలో ఎక్కడ ఏ ప్రదేశాలలో వుండినా ఆ ప్రదేశాలలో మండలి భారత పాకిస్తాన్ సంఘర్షణ విషయంలో ఏమి చేయడమా అని అంతులేని సమాలోచనలు సాగించింది ఈ సంఘర్షణకు సంబంధించినంతవరకు ఏమి చేయుగల్లింది ఒక్కటే వుంది పాకిస్తాన్ చేత కూడా యుద్ధ విరమణకు అంగీకరింపచేయడం ఇప్పుడు భద్రతా మండలి బుధవారం నాటికిల్లా భారత పాకిస్తాన్‌లు యుద్ధాన్ని విరమించాలని తీర్మానించింది చైనా శ్రీముఖానికి యీ తీర్మానానికి సంబంధం లేదని అనలేము అయితే ఇప్పుడు పాకిస్తాన్ ఇందుకు ఆమోదిస్తుందా అన్న జటిల సమస్య

పాకిస్తాన్ ఇందుకు అంగీకరిందదూ అంటే, అందుకు కారణం ఎవరో ఆలోచించి, అందుకు తగిన ప్రతి క్రియ యేమిటో ఒక్క భద్రతా మండలియే గాక, ప్రపంచంలో శాంతిని కాపాడవలసివున్న అగ్ర రాజ్యాలు విశేషంగా ఆలోచించుకోవలసి వుంది.

చైనా ఉద్ధతి విధానం ఎట్లయేమి, పాకిస్తాన్ దురాక్రమణ ఎట్లనేను భారత ప్రభుత్వం వైఖరి యేమో విశేషంగా వుంది భారత్ – పాక్ సంఘర్షణలో యుద్ధ విరమణ విషయంలో భారత ప్రభుత్వ విధానాన్ని భద్రతా మండలిలో శ్రీ దాగ్లా చాలా స్పష్టంగా వివరించారు ఈ పరిస్థితిలో పాకిస్తాన్ కలిసి రాక, చైనాయే భారత దేశంపై దురాక్రమణకు దండయాత్రకు దిగితే, భారత ప్రభుత్వం ఏమి చేయదలచుకున్నదీ కూడా రక్షణ మంత్రి శ్రీ చవాన్ విశదం చేశారు "చైనా గనుక దురాక్రమణ జరపడానికి నిశ్చయించుకుంటే ఆ దురాక్రమణను దృఢమైన ఎట్టుదలతో ఎదుర్కొనడానికి సిద్ధంగా వున్నాము' అని శ్రీ చవాన్ స్పష్టంగా చెప్పారు

ఈ వ్యవహారంలో అగ్ర రాజ్యాలు తమ బాధ్యతలను విస్మరించి లాభం లేదు ఒక దురాక్రమణదారుడు, మరికొందరు దురాక్రమణదారులను కలుపుకొని, ప్రపంచంలో శాంతి యితరంగా అభ్యుదయాన్ని సాధించుకుంటున్న ప్రజాస్వామ్య రాజ్యాల శాంతి భద్రతలను భంగపరచడానికి గమకిస్తూ వున్నప్పుడు, ఆ ప్రయత్నం ఇంకా చిన్నగా వున్నప్పుడే, ఆ దౌష్ట్యాన్ని శిక్షించాలి రెండవ ప్రపంచ యుద్ధకాలంలో హిట్లర్‌ను అట్లా ఆదిలో శిక్షించని కారణంచేతనే ప్రపంచం ఆ మహావిలయాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది ఇప్పుడు చైనా దురాక్రమణ తత్త్వం హిట్లర్ తత్త్వం కన్నా ఘోరమైనది. ఆ తత్త్వాన్ని సహించి ప్రపంచం నెత్తికెక్కడానికి ప్రమాదాన్ని తెచ్చిపెట్టడం వివేకం కాదు అందువల్లనే ఇప్పుడు చైనా భారత్‌ను ఏమి చేసినా, ప్రపంచంలోని శాంతిని కోరే రాజ్యాలన్నీ ఈ చైనా ప్రమాదాన్ని శిక్షించడానికి సిద్ధములు బిగించుకొనడం అవసరం

పౌర రక్షణ: రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయాలు

—:o:—

దేశం సరిహద్దులమీదుగా పరిస్థితులు బాగుగా లేనందున సరిహద్దులలో వున్న రాష్ట్రాలే గాక, దేశంలోని అన్ని రాష్ట్రాలు కూడా పౌరరక్షణను గురించి ఆలోచించడం, అందుకు తగు ఏర్పాట్లు చెయ్యడం అవసరమవుతున్నది అందువల్లనే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ స్వచ్ఛంద దళాలను పౌర రక్షణకు వినియోగం చెయ్యాలని నిశ్చయించింది

పట్టణాలలో అయితే పౌర రక్షణ కార్యకలాపాల నిర్వహణకు సోల్జర్ దళాలు మొదలైనవి వుంటాయి ఎత్తైన ప్రాంతాలలో ఈ ఏర్పాట్లు లేవు అయితే గ్రామాలలో కూడా పౌరరక్షణకు ఏర్పాట్లు చెయ్యవలసిన అవసరం ఉంది అందువల్ల ఇందుకు వేరే సంస్థలను నిర్మించడం ఎందుకని ఇప్పుడు వున్న గ్రామీణ స్వచ్ఛంద దళాలనే ఈ పౌర రక్షణకుకూడా వినియోగించడం మంచిదని రాష్ట్ర ప్రభుత్వం భావించి ఉంటుంది

అయితే పౌరరక్షణ అనగానే అందుకు శిక్షణ మొదలైనవి వుండాలి అటువంటి శిక్షణకు కూడా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది పౌర రక్షణలో సాంకేతిక సంబంధమైన కార్యక్రమాలు కూడా కొన్ని కొన్ని ఇమిడివుంటాయి సంరక్షణ కార్యకలాపాలకు సంబంధించి మరమ్మత్తులు మొదలైన పనులకు సంబంధించి, ఇంకా ఇతరమైన పనులకు సంబంధించి, శిక్షణ ఇప్పించాలి ఇందుకోసం అడిషనల్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ శివకుమార్ లాల్‌ను ప్రభుత్వం నియమించింది ఈ శిక్షణ 2000 మందికి చొప్పున సమకూర్చబడుతుంది మొత్తం 2000 మందికి శిక్షణ ఇస్తారు

ఈ స్వచ్ఛంద దళాలను మరికొన్ని ప్రయోజనకరమైన కార్యక్రమాలకు కూడా వినియోగించడం యోగ్యమని మంత్రివర్గం భావిస్తున్నది అటువంటి కార్యకలాపాలలో శాంతి భద్రతల సంరక్షణ, అధికోత్పత్తి మొదలైన అంశాలు వున్నాయి అయితే శాంతి భద్రతల సంరక్షణకూడా పౌర రక్షణ వ్యవహారం క్రిందకు వస్తుందేమో తెలియదు అది పోలీస్ విభాగం పని. ఆ పనిలో ఈ స్వచ్ఛంద దళాలను ఉపయోగించడం అంటే పోలీస్ పనులు కూడా కొన్ని ఆ దళాలకు అప్పగించడం క్రిందకు వస్తుందేమోనని పిస్తున్నది ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించవలసి ఉంది

అధికాహారోత్పత్తి దేశానికి ఇప్పుడు అత్యంత అవసరంగనుక ఈ స్వచ్ఛంద దళాలను అందుకోసం వినియోగించడం, ఉచితంగానే ఉంటుంది ఇది గ్రామాలలో నిర్వ్యాపార త్వాన్ని తొలగించడానికికూడా ఉపయోగపడవచ్చు ఉపయోగపడాలి కూడాను

పూర్వం చైనా దండయాత్ర అంటూ జరిగిన సందర్భంలో ఈ గ్రామీణ స్వచ్ఛంద దళాలు ఏర్పాటు చెయ్యబడినాయి అప్పటినుంచీ ఆ దళాలకు సుష్టుగా శిక్షణ ఇప్పించి, తగు కార్యక్రమాల నిర్వహణకు వినియోగించి ఉన్నట్లయితే ఎంతో బాగుండేదేమో ఇప్పుడు చేసిన ఈ నిర్ణయాలకు సంబంధించి ఏమి చర్యలు తీసుకోవాలో జిల్లా పరిషత్తు అధ్యక్షులు మొదలైనవారితో చర్చించాలని అనుకోంటున్నందువల్ల ఆ దళాలు ఇంతకాలం నిరుపయోగంగా పడి వున్నాయని అర్థంచేసుకోవలసి వస్తున్నది.

ఈ స్వచ్ఛందదళాల కులటు పౌరరక్షణ, ఇటు గ్రామీణఅభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలకు ఉపయోగపడే విధంగా శిక్షణ ఇచ్చి, వాటిని వినియోగించుకొంటే రాష్ట్రానికి అందువల్ల ఉభయతారకమైన ప్రయోజనం సమకూరుతుంది. ప్రభుత్వం ఇప్పుడు ఈ ఆలోచనకు రావడం, నిర్ణయం చెయ్యటం ఉచితంగా ఉంది

జోధ్‌పూర్ పై పాక్ విమానాల దాడి

డజను బాంబులు వేసినట్లు వెల్లడి

జయపూర్, సెప్టెంబర్ 21 పాకిస్తానీ విమానాలు ఈ తెల్లవారుఝామున 4 15 4 45 గంటల మధ్య రెండు సార్లు జోధ్‌పూర్ పైదాడి చేసి డజను బాంబులు వేశాయని నేడిక్కడి అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు

విమాన విధ్వంసక శతఘ్నులు శత్రు విమానాలపై కాల్పులు జరిపాయి. వివరాలు ఇంకా అందలేదు. ఉదయం 6—30కు మళ్ళీ విమాన దాడి హెచ్చరిక జరిగింది. అయితే శత్రు విమానాలేవీ కనిపించలేదు.

జోధ్‌పూర్ ప్రాంతంపై 159 బాంబులు

జోధ్‌పూర్, సెప్టెంబర్ 21 : పాకిస్తాన్ విమానాలు జోధ్‌పూర్ నగరం పైన, దాని సరిహద్దు ప్రాంతాలపైన ఇంతవరకు జరిపిన 49 దాడులలో 159 బాంబులను వేశాయి. ఈ బాంబులలో కొన్ని వేయి పౌండులవి కూడా ఉన్నాయి. పాకిస్తాన్ విమానాలు నేడు వెన్నెలను అనుగా తీసుకొని జోధ్‌పూర్ నగరానికి అయిదు మైళ్ళ దూరంలో గల భగత్—కీ—కోటి రైల్వే స్టేషన్‌పై 12 మధ్యరకం, చిన్న రకం, బాంబులను వేశాయి.

దాని ఫలితంగా స్టేషన్‌లో ఉన్న గూడ్సు వ్యాగన్లు, రైలు పట్టాలు, తంతి, విద్యుచ్ఛక్తి తీగలు ధ్వంసమైనాయి.

—:o:—

పోరుకు ఔధత పాకిస్తాన్‌దే

నేపాల్ రాజుకు వ్రాసిన లేఖలో రాష్ట్రపతి స్పష్టీకరణ

భావ్నగర్, సెప్టెంబరు 21 : భారత్—పాకిస్తాన్ సంఘర్షణలో నేపాల్‌రాజ మహేంద్ర అందోళనలో తాము పాలుపంచుకుంటున్నామనీ, మరింత రక్తపాతాన్ని నివారించేందుకు, పోరును వెంటనే ఆపివేయాలని, భారత్ అత్యంతతో వున్నదని, రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేపాల్‌రాజుకు తెలియజేశారు.

పోరు విరమించవలసిందని, భారత్—పాకిస్తాన్ దేశాల అధ్యక్షులకు నేపాల్‌రాజు చేసిన విజ్ఞప్తికి సమాధానమిస్తూ, సమితి ప్రధాన కార్యదర్శి శాంతిపునరుద్ధరణకు చేసిన కృషికి భారత్ పూర్తిసహకార మిచ్చిందనీ, ప్రస్తుత పోరుకు బాధ్యతంతా పాకిస్తాన్‌దేనని రాష్ట్రపతి తెలియజేశారు.

జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రంలోకి పాకిస్తాన్ పెద్దఎత్తున సాయుధ అక్రమ ప్రవేశకులను, దళాలను పంపటాన్ని రాష్ట్రపతి శ్రీమహేంద్రప్రభృతులకు తెచ్చారు. ప్రస్తుత విషమపరిస్థితికి పాకిస్తాన్‌దే బాధ్యత అన్న విషయాన్ని, భద్రతామండలి సమితి ప్రధాన కార్యదర్శి సమర్పించిన నివేదిక తేటతెల్లం చేసిన దన్నారు.

జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రం మొత్తాన్ని బలప్రయోగంలో అక్రమించుకునేదృష్టితోనూ, అలా జరగకపోతే సంప్రదింపుల కోసం భారత్‌పై ఒత్తిడితెచ్చే లక్ష్యంతోనూ, పాకిస్తాన్ పోరువిరమణదేశాన్ని ఉల్లంఘించి, అంతర్జాతీయ సరిహద్దు మీదుగా భారత్‌పై దాడిజరిపిందని రాష్ట్రపతి స్పష్టీకరించారు.

నాగార్జునసాగర్ కాల్వలకు నీరు

వచ్చే జూన్‌లో విడుదల

ఎ. సి. వెల్లడి

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 21: 1966 జూన్‌కు నాగార్జునసాగర్ నుంచి కాల్వలద్వారా నీళ్ళు నదులు పెట్టబడతాయని నీటి పారుదల, ఆహారశాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఇవాళ "ఆంధ్ర పత్రిక" ప్రతినిధికి చెప్పారు.

సామూలాగా లుంచే కేటాయింపులు గాక అదనంగా 9 కోట్ల రూపాయలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడుగగా 7కోట్ల రూపాయలు నాగార్జున సాగర్‌కు, ఒకకోటి రూపాయలు తుంగభద్ర ఎగువ కాల్వకు వారు కేటాయించారని, మరొక కోటి రూపాయలు కూడా మార్చి లోపల రాగలదని ఆశిస్తున్నామని మంత్రి తెల్పారు.

కృష్ణా, గోదావరి జిల్లాలలో ఆహార ధాన్యసేకరణ, ఆహార పరిస్థితి చూడటానికి రేపటినుంచి కృష్ణా గోదావరి జిల్లాల్లో నాలుగు రోజులు పర్యటిస్తున్నా మన్నారు.

వ్యవసాయ పరిశోధనసంస్థ కార్యవర్గ సమావేశానికి తాము ఢిల్లీకి రేపు పెట్టుకున్న ప్రయాణాన్ని రద్దుచేసుకుని, జెట్టాబిల్డాలకు వెడుతున్నా మన్నారు. తమ పర్యటనలో ఎలాంటి విందులుగాని స్వీకరించేది లేదని తెలియచేశారు. రైతులనుండి తెలీగా తీసుకొనే, ధాన్యం, పన్నబియ్యం, అయిదు రకాలుగా విభజించానుని, అక్కుర్ల్లిధర క్వింటాల్‌కు రూ. 39 వుండాలని అనుకున్నామని మంత్రి అన్నారు.

సస్యాభివృద్ధికే ప్రభుత్వం పర్యవసాలు లగ్నం చేస్తోందని, దానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. రేషనింగ్ పెట్టేచోట 8 అవున్సుల బియ్యం ప్రభుత్వం యివ్వవచ్చునని, రెండు అవున్సుల గోధుమవుంటే ఆరు అవున్సుల బియ్యం, రెండు అవున్సుల గోధుమ యిస్తుందనీ చెప్పారు.

జవానులకు ఉచితంగా సిగరెట్లు

బొంబాయి, సెప్టెంబరు 20 : గోల్డన్ టుబాకో కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్, బొంబాయివారు సరిహద్దులలోని వివిధ రంగములలోగల మన జవానులకు యింతవరకు ఉచితముగ 120 లక్షల సిగరెట్లు సరఫరా చేశారు. వీటిలో పనామా, గోల్డన్ వారి గోల్డ్‌ఫ్లెక్ సిగరెట్లు వున్నాయి.

చైనా భూభాగంలోకి భారత సేన చొచ్చుకు వచ్చినట్లు అభాండం

తీవ్రఫలితాలుతప్పవనితిరిగి పెకింగ్ బెదిరింపు

పెకింగ్, సెప్టెంబర్ 20: చైనా-భారత సరిహద్దులో "అతిక్రమణలను, కవ్వింపు చర్యలను నిలిపివేయవలసిందిగా భారత్‌కు చైనా కొత్త హెచ్చరిక ఎంపిట్టు నవచైనా వార్తాసంస్థ తెలిపింది

కొత్తగా సరిహద్దు అతిక్రమణలజరిగితే వాటివల్ల కలిగే పరిణామాలకు భారత్ పూర్తిబాధ్యత వహించవలసి వుంటుందని ఇక్కడ భారత దవుత్యవ్యవహర్తమ చైనా అందజెసిన పత్రంలో పేర్కొనబడింది.

భారతసైనికులు టిబెట్‌లోని చైనా భూభాగంలోకి నాలుగుమైళ్ళదూరాలకు చొచ్చుకొనివచ్చి, సివిలియన్ వారిపై కాల్పులు జరిపినట్టు పెకింగ్ అంతకుముందు ఆరోపించింది.

చైనా—భారత సరిహద్దులో పశ్చిమ రంగంలోగల డమ్‌చెక్‌లోకి భారత సైనికులు చొచ్చుకొనివచ్చి, చైనీస్ పౌరులపై కాల్పులు జరిపినట్టు ప్రత్యేకించి ఒక సంఘటనను చైనా తన పత్రంలో పేర్కొన్నది.

భారత దవుత్యవ్యవహర్త శ్రీ జె. సి. మెహతాను నేడు రాత్రి 7—30 గంటలకు చైనా విదేశాంగమంత్రిత్వశాఖ కార్యాలయానికి పిలిపించి,చైనాఆరోపణలు వినిపించారు.

"డమ్‌చెక్ సంఘటన, 1962 అక్టోబర్‌లో చైనాపై భారత్ పెద్దఎత్తున జరిపిన సాయుధ దాడిని అరికట్టిన తర్వాత చైనా—భారత సరిహద్దులో భారత సాయుధ దళాలు జరిపిన తీవ్రమైన కవ్వింపుచర్యగా" చైనా తన పత్రంలో పేర్కొన్నది.

భారతీయులు నిన్న డమ్‌చెక్‌లోకి చొచ్చుకొనివచ్చి, అక్కడ కాపలావున్న చైనీయులపై కాల్పులు జరిపారని చైనీస్ పత్రం ఆరోపించింది.

తాము చేసిన హెచ్చరికలు విఫలమయిన తర్వాత అక్కడ చైనీయులు ఎదురుకాల్పులు జరిపి, భారత సైనికులను త్రిప్పికొట్టారని ఈ పత్రం వివరించింది.

చైనా తన పత్రంలో ఇలా పేర్కొన్నది : "భారతీయ దళాలు చైనా భూభాగంలోకి చొచ్చుకొనివచ్చి, చైనీస్ సివిలియన్ సిబ్బందిపై సాయుధదాడి జరిపిన తీవ్ర సంఘటనపట్ల భారత రాయబార కార్యాలయానికి చైనా విదేశాంగశాఖ తన "అభినందనలు" తెలుపుతూ, ఈ క్రింది విషయాలను పేర్కొన సబిలపిస్తున్నది :

"1965 సెప్టెంబర్ 19 వ తేదీ మధ్యాహ్నం 2—30 గంటలకు చైనా—భారత సరిహద్దులోని పశ్చిమరంగంలోగల చైనా భూభాగంలోవున్న డమ్‌చెక్‌లోకి అక్రమంగా ప్రవేశించిన భారత సైనికులు ముటా, తూర్పువైపుకు నాలుగు కిలోమీటర్లలోపలికి చొచ్చుకొనివచ్చి చైనీస్ పౌరసిబ్బందిపై కాల్పులు జరిపింది.

"తాము చేసిన హెచ్చరికలు విఫలమయిన అనంతరం చైనీస్ సివిలియన్ సిబ్బంది ఎదురు కాల్పులు జరిపి, భారత సైనికులను త్రిప్పికొట్టారు.

"ఈ సంఘటన 1962 అక్టోబర్‌లో చైనాపై భారత్ పెద్దఎత్తున జరిపిన సాయుధదాడి అనంతరం చైనా—భారత సరిహద్దులో భారత్ జరిపిన తీవ్రమైన కవ్వింపుచర్య. చైనా ప్రభుత్వం దీనికి భారత ప్రభుత్వానికి తీవ్రనిరసన తెలుపుతున్నది."

చైనా ఆరోపణలకు భారత్ ఖండన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 : చైనా—భారత సరిహద్దులో భారత సైనికులు అతిక్రమణలు జరిపినట్టు, కవ్వింపుచర్యలు సాగించినట్టు చైనా కొత్తగా భారత్‌కు అందజేసిన పత్రంలో చేసిన ఆరోపణలు "సత్య విదూరమైనవని, ఉద్రిక్తతను పెంచడానికి ఉద్దేశించినవని" ఇక్కడ అధికారవర్గాలవారు పేర్కొన్నారు.

చైనా ఆరోపించిన విధంగా భారత్ ఎట్టి అతిక్రమణలకు తలపడలేదని వీరు స్పష్టం చేశారు.

చైనా ఆరోపణలకు కొలంబో పత్రికి ఖండన

కొలంబో, సెప్టెంబర్ 20 : భారత్‌కు చైనా ఇటీవల పంపిన శ్రీముఖంలో చేసిన ఆరోపణలు అస్పష్టమైనవని, కొలంబో దినపత్రిక "సన్" నేడు పేర్కొన్నది. ఇటువంటి అస్పష్టమైన ఆరోపణలతో భారత్‌పై చైనాదాడి జరిపినట్టయితే, కన్‌బాడవ, కాశ్మీర్ తదితరచోట్ల పాకిస్తాన్ చైనా వ్యూహాలను అనుసరించి, చైనాతో కుమ్మక్కయి భారత్‌పై దాడిచేసిందని శ్రీలంకవంటి బిందిత దేశాలు విశ్వసించక పోవడం కష్టం కాగలదని ఆ పత్రిక వ్రాసింది.

సిక్కింలో నిజంగా సరిహద్దు అతిక్రమణలు గనుక జరిగినట్టయితే, వాటిని శాంతియుత సంప్రదింపులద్వారా పరిష్కరించుకొనడం వలన ప్రస్తుతపు వ్యవహారాల్లో తగినంత అభివృద్ధిని సాధించలేకపోవచ్చును. పొటవారితో మాట పట్టింపులకు దిగడం మంచిదికాదు. కృత్తికా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

భారత్‌పై చైనా దాడిఅవకాశం: ఫార్మోజా రక్షణమంత్రి ప్రకటన

హోనులులు, సెప్టెంబర్ 20 : భారత్‌పై చైనా దాడిజరిపే అవకాశం హెచ్చుగా కలదని ఫార్మోజా రక్షణమంత్రి, జనరల్ ఇసామో చాంగ్‌కైషేక్ పెద్దకుమారుడు అయిన శ్రీ చాంగ్‌చింగ్—జపో నేడు పేర్కొన్నారు.

రక్షణమంత్రి శ్రీ రాబర్ట్ మెక్‌నమారా ఆహ్వానంపై ఆమెరికాలో పదిరోజుల పర్యటన నిమిత్తం శ్రీ చాంగ్ ఇక్కడకు వచ్చారు.

"భారత సరిహద్దుపై చైనా బంప్రయోగంచేసే అవకాశం హెచ్చుగావుంది. అయితే కమ్యూనిస్టుచైనా ప్రపంచంలో ఉద్రిక్తతను, సంక్షోభాన్ని పెంచేచర్యలను ఇంకా కొనసాగిస్తుందా ? అన్న విషయం ఇంతకంటే ప్రధానంగా గమనించవలసిన విషయం. వారు (చైనావారు) ఇందుకు ఉద్దేశిస్తున్నట్లు తోస్తున్నది" అని ఆయన అన్నారు.

—:o:—

జకర్తాలో భారత్ దౌత్యసిబ్బంది

తొలగింపు మంచిది కాదని

శ్రీ స్వరణ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21: ప్రస్తుత తరుణంలో ఇండోనేసియానుంచి భారతీయ దౌత్య సిబ్బందిని ఉపసంహరించడం మన శ్రేయస్సుకు మంచిది కాదని జాగ్రత్తగా ఆలోచించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయానికి వచ్చిందని విదేశాంగ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

సుమత్రాలో భారత రాయబార కార్యాలయం పశ్చిమ జావాలో భారతీయుల ఆస్తులు ఇండోనేసియన్లు వశం చేసుకున్నట్లు వచ్చిన వార్తలపై సావధాన తీర్మానానికి మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ ఇండోనేసియా భూభాగంలోకల విదేశీదౌత్య కార్యాలయాలకు రక్షణ కల్పించవలసిన అంతర్జాతీయ బాధ్యతను ఇండోనేసియా ప్రభుత్వం నిర్వర్తించలేకపోయినదన్న విషయం స్పష్టమన్నారు.

—:o:—

అమృత్‌సర్‌పై దాడికి 5 సార్లు ప్రయత్నం

అమృత్‌సర్, సెప్టెంబర్ 21 : అమృత్‌సర్‌పైనా, పరిసర ప్రాంతాలపైనా నిన్నరాత్రి 7 గంటల నుంచి ఈ రోజు ఉదయం నాలుగు గంటల వరకు పాకిస్తాన్ సాబర్ జెట్ విమానాలు 5 సార్లు ప్రయత్నించాయి. అయితే విమాన విధ్వంసక శతఘ్నులను పేల్చి, వాటిని తరిమి వేయటం జరిగింది.

జకర్తాలో భారత్ పక్షాన్న కోర్కెలపట్ల భారత సానుభూతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21: రాజ్యాంగబద్ధంగా పక్షాన్నకు సర్వవిధాలా తోడ్పడగలమని. వారి న్యాయమైన కోర్కెలపట్ల ఆశలపట్ల భారత దేశానికి సానుభూతిగలదని విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు రాజ్యసభలో పేర్కొన్నారు

శ్రీ జి. మురహరి ప్రశ్నకు విదేశాంగ శాఖ ఉపమంత్రి సమాధానమిస్తూ శ్రీ ఖాన్ అబ్దుల్‌గఫర్‌ఖాన్ భారత్‌కు గౌరవనీయుడైన నాయకుడని, ఆయన పట్ల మన దేశంలో అత్యంత గౌరవం, వాత్సల్యం ఉన్నవని తెల్పారు. కాబూల్‌లోని భారత రాయబారి ఇటీవల శ్రీ గఫర్‌ఖాన్‌ను కలుసుకున్నారని మంత్రి వివరించారు. భారత దేశాన్ని పంద్రించవలసిందిగా శ్రీ ఖాన్‌అబ్దుల్‌గఫర్‌ఖాన్‌ను ప్రభుత్వం అహ్వానించిందవి ఆయన తనకు యిష్టం వచ్చినప్పుడు రావచ్చని శ్రీ దినేష్‌సింగ్ చెప్పారు.

—:o:—

సమితి కార్యకర్తకి భారత్ సమాధానం

ప్రతిపక్షాల నాయకులకు ప్రధానమంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21: ఐక్యరాజ్య సమితి ప్రధానకార్యదర్శి చేసిన యుద్ధ విరమణ ప్రతిపాదనకు ప్రభుత్వం సమాధానం పంపిందని ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నేడు పార్లమెంటులోని ప్రతిపక్షాల నాయకులను కలుసుకొని తెలియజేశారు.

ఈ సమస్య పై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి ప్రతిపక్షాల నాయకులు తమ సమ్మతి తెలియజేసినట్లు తెలుస్తున్నది

చైనా యుద్ధం తెచ్చిపెటుకోదు

బ్రిటిష్ విదేశాంగమంత్రి భావం

వోస్లో, సెప్టెంబరు 21: చైనా తన సరిహద్దులలో యుద్ధాన్ని కోరటం లేదనీ మామూలు ఆయుధాలతో అమెరికా తన అణ్వాయుధ స్థావరాలను నాశనం చెయ్యగలదన్న భయమే అందుకు కారణమనీ బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ పాట్రిక్‌గోర్డన్ వాకర్ గత రాత్రి ఇక్కడ చెప్పారు.

"తన తక్షణ జాతీయ ప్రయోజనాల విషయమై వత్తిడి చేయటంలో సంయమనం చూపటం చైనాకు తెలుసు. అమెరికా ప్రమాదకరమైన అణ్వాయుధాలు కల రాజ్యమని దానికి తెలుసు. తన సరిహద్దులలో ముఖాముఖి అమెరికాతో యుద్ధాన్ని అది కోరుకోదు." అని ఆయన ఇక్కడ కన్సర్వేటివ్ విద్యార్థుల సంఘ సమావేశంలోమాట్లాడుతూ వివరించారు.

—:o:—

చైనాచే అమెరికా విమానం కూల్చివేత

పెకింగ్, సెప్టెంబరు 21 : అమెరికాకు చెందిన ఫైటర్ విమానాన్ని చైనా నిన్న హైనాన్ దీవి ప్రాంతంలో కూల్చివేసి, విమాన చోదకుని నిర్బంధించిందని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

దినఫలం

నూతన వ్యవహారాలకు: సెప్టెంబర్ 22 బుధవారం సాయంత్రం 6—07 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిదికాదు. 23 గురువారం మధ్యాహ్నం 2—55 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు.నక్షత్రం మంచిదికాదు.

22-9-1965 బుధవారం

(శక సం 1887 భాద్రపద మాసం 31)

మేషం

ఇతరుల నిమిత్తం మీరు యే ప్రయత్నం చేసినా సులువుగా వెరవేరుతుంది. కాని మీ స్వంత వ్యవహారాల్లో చాలా ప్రతిఘటనను యెదుర్కొనవలసి వస్తుంది. కోర్టు వ్యవహారాలు ఇది వరకటికంటే బాగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది. భరణీనక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

వృషభం

వ్యాపారంలో మీకు మున్ముందు లాభించగల వ్యవహారాల్లో మీరు దృష్టిని కేంద్రీకరించడం వలన ప్రస్తుతపు వ్యవహారాల్లో తగినంత అభివృద్ధిని సాధించలేకపోవచ్చును. పొటవారితో మాట పట్టింపులకు దిగడం మంచిదికాదు. కృత్తికా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

ఆదాయం మాట యెలాగ ఉన్నా, సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి రావడం వలన అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా వెరవేరుతాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. కుటుంబ సంతోషం అభిస్తుంది. ఆర్ద్రా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా వెరవేరతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా కొంత వరకు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. పుణ్య కార్యాలు చేస్తారు. ఆశ్లేషా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం

ఈ దినం కూడా అనుకూలంగా ఉంటుందని ఆశించడానికి అవకాశంలేదు. భార

సియాల్‌కోటు రంగంలో మరో 2 స్థావరాలు వశం

చాంబ్ రంగంలో 50 మంది శత్రు సైనికుల వధ: లాహోర్ రంగంలో 15 కొత్త టాంకులు ధ్వంసం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21 :

సియాల్‌కోట రంగంలో మన సేనలు మొన్న మరో రెండు స్థావరాలను, బర్మాక్ రంగంలో దాలిలసే పట్టణాన్ని స్వాధీనం చేసికొన్నాయి సియాల్‌కోట ప్రాంతంలో నిన్న పాకిస్తాన్ దళాలు జరిపిన ఎదురుదాడిని మన సేనలు భగ్నం చేశాయి ఈ ప్రాంతంలో మన దళాలు తమ స్థావరాలను నిలుపుకొన్నాయి

సుచేత్ ఘర్‌కు వాయువ్యంగా నాలుగు మైళ్ల దూరంలోని ఒక ప్రాంతంలో కనబడ్డ దళాల మద్దతుతో పాకిస్తాన్ సదాతిదళాలు శత్రుదీకరించడాన్ని మన సేనలుచూసి, వారిపై కాల్పులు జరిపాయి. దీనితో శత్రుసేనలు వెల్లాచెదరై పారిపోయాయి. తిలక్‌పూర్, మహాబీపూర్ అనే రెండు స్థావరాలను మనసేనలు మొన్న స్వాధీనం చేసికొన్నాయి. ఈ రెండు స్థావరాలూ సుచేత్‌ఘర్‌కు వాయువ్యంగా సుమారు మూడుమైళ్ల దూరంలో వున్నాయి.

తమను గెంటివేసిన ప్రాంతాలపై పాకిస్తానీయులు కాల్పులు జరుపుతున్నారు. ఫిల్లోరా, జస్సోరాన్, రసుల్‌పూర్, కలరవండా మొదలైన ప్రాంతాలనుంచి పాకిస్తాన్ సైనికులను మనదళాలు గెంటివేశాయి. ఈ ప్రాంతాలు బ్రజాగరికి నైరుతి, దక్షిణ దిశలలో నాలుగు మైళ్లలో వున్నాయి.

లాహోర్‌రంగంలో, ఇచోగిల్ కాల్వకు మన దళాలు వున్నచోటున శత్రుసైనికులను పూర్తిగా తరిమివేస్తున్నారు. ఈ రంగంలో నిన్న జరిగిన సంఘర్షణలలో మొత్తం శత్రువు కుదురుచెందిన 15 కొత్తటాంకులను మన దళాలు ధ్వంసం చేశాయి. మరికొన్నిటిని పాడుచేశాయి. భూమిమీదనుండి జరిపిన కాల్పులవల్లనే యీ టాంకులన్నిటినీ ధ్వంసం చేశారు.

చాంబ్—జపరియన్ రంగంలో మొన్న మన సేనలు చెలకలుంచి శత్రువుపై దాడి చేసి, ఏడెనిమిది మంది శత్రుసైనికులను హతం చేశారు. 70 మందిని గాయపరిచారు.

గాద్రారోడ్ స్టేషనుకు నైరుతిగానుమారు 18 మైళ్లదూరంలోని 'దాలి' పట్టణాన్ని మనసేనలు స్వాధీనం చేసికొన్నాయి; ఇక్కడి ప్రతిఘటన అంతగా లేదు.

సర్‌గోధావద్ద పాకిస్తాన్ విమానాశ్రయంపై భారత వైమానికదళం గుళ్ళవర్షం కురిపించి, అక్కడి కట్టడాలకు చాలా నష్టం కలుగజేశారు.

ఢిల్లీలో న్యూయార్క్ పయనం

కరాచి, సెప్టెంబర్ 21 : పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జె. ఎ. భుట్టో నేడిక్కడునుంచి లండన్‌మీదుగా న్యూయార్క్ బయలుదేరివెళ్ళారు.

ప్రధాని ప్రకటన వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21: భద్రతా మండలి తీర్మానంపై ప్రధాని శ్రీ శాస్త్రి నేడు ప్రకటన చేయవలసి వుండగా, ఈ రోజు తలెత్తిన పరిస్థితి కారణంగా ఆ ప్రకటనను వాయిదా వేశారు.

(ప్రధాని జమ్మూకాశ్మీరు ప్రకటనచేయవచ్చు)

భారత్, పాక్ యుద్ధంలో ఉభయపక్షాల నష్టాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : ప్రస్తుత పోరాటంలో భారత్‌కు కలిగిన నష్టంకన్నా ఎన్నో రెట్లు అధికంగా అన్ని విధాలా పాకిస్తాన్ నష్టపడింది.

ఇంత వరకు ఉభయ పక్షాలకు కలిగిన నష్టం వివరాల దిగువ విధంగా ఉన్నాయి. పాకిస్తాన్ చెందిన 391 టాంకులను మన పదాతి బలాలు ధ్వంసం చేసినవి.

అందులో పాటన్ టాంకులు :222, షెర్మన్ 43, 126 చాఫీలు మొదలైన రకాల టాంకులు ఉన్నాయి. అవి గాక 38 పాక్ టాంకులను చెక్కచెదరని స్థితిలో భారత బలాలు వశం చేసుకొన్నాయి. మన దాడుల వల్ల దెబ్బతిన్న టాంకులను పాకిస్తాన్ ప్రస్తుత పోరాటంలో ఉపయోగించజాలరు.

మొత్తం 64 విమానాలను పాకిస్తాన్ కోల్పోయింది. అందులో 42 సాబర్ జెట్, ఐదు సూపర్‌సానిక్ యఫ్. 104, ఏడు బి—57, రెండు సి—130 రవాణా విమానాలు, ఆరు తదితర రకాల విమానాలు ఉన్నాయి. వీటికి తోడు పాక్ విమానాశ్రయాలపై భారత్ విమాన దాడుల వల్ల కూడా అసంఖ్యాకంగా శత్రు విమానాలు ధ్వంసమైనాయి.

జననష్టం కూడా పాకిస్తాన్‌కే అధికంగా కలిగింది. 22 మంది అధికారులతో సహా 3500 మంది పాక్ సైనికులు హతులైనారు. 12 మంది అధికారులతో సహా 443 మంది పాక్ సైనికులు ఖైదీలుగా మనకు పట్టుబడినారు.

మనం 100 టాంకులను, 32 విమానాలను నష్టపడ్డాము. 64 మంది అధికారులతో సహా 976 మంది భారత సైనికులు రణ రంగంలో మరణించారు. మన సైన్యాధికారులు తమ బలాల అగ్రభాగానునిలచి పోరాటానికి నాయకత్వం వహించినందునే వారు ఎక్కువగా మరణించారు.

తూర్పుపాకిస్తాన్ నుంచి బ్రిటిషర్ల తరలింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : వచ్చే కొంద రోజులలోను తూర్పు పాకిస్తాన్ నుంచి కొన్ని వందల మంది బ్రిటిష్ జాతీయులను తరలించనున్నట్లు బి. బి. సి. ప్రకటించింది. పశ్చిమ పాకిస్తాన్‌లోని బ్రిటిష్ జాతీయులను కూడా తరలించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆ సంస్థ తెలిపింది.

అంబాలా చర్చి ధ్వంసం

ప్రధానిశాస్త్రి విచారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడొక ప్రకటన చేస్తూ పాకిస్తానీ విమానాలు నేటి ఉదయం అంబాలాలోని సెయింట్ పాల్స్ చర్చిని ధ్వంసం చేశాయన్న వార్తవిని మ్రాన్పడిపోయానన్నారు.

పాకిస్తాన్ విచక్షణా రహితంగా మామూలు ప్రజలపైన పవిత్ర చర్చి లపైన బాంబులు వేస్తున్నారనడానికి ఇది మరొక నిదర్శనమని, ప్రపంచం అంతా ఈ దుష్కార్యాన్ని ఖండించవలసి ఉందని ఆయన చెప్పారు.

మరో 2 పాక్ జెట్ విమానాల కూల్చివేత

చండీఘర్, సెప్టెంబర్ 20 : అంబాలా నగరంపై నిన్న రాత్రి, నేటి ఉదయం దాడి చేసిన పాకిస్తానీ విమానాలలో ఒక దానిపై మన విమాన విధ్వంసక శతఘ్నిదళాలు కాల్పులు జరపగా, అది అంబాలా—పాటియాలా జిల్లాల సరిహద్దు గ్రామమైన తంభూవద్ద కూలిపోయినదని అధికార ప్రతినిధి నేడిక్కడ వెల్లడించారు.

లాహోర్ రంగంలో పాక్ జెట్ కూల్చివేత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : లాహోర్ రంగంలో నేటి మధ్యాహ్నం జరిగిన వైమానిక యుద్ధంలో భారత వైమానిక బలగం పాకిస్తాన్ శాబర్‌జెట్ విమానాన్ని కూల్చివేసింది. వైమానిక యుద్ధాలలో మన విమానాలు కూల్చివేసిన పాక్ శాబర్ జెట్‌లలో ఇది 32వ విమానం.

మండలి విజ్ఞప్తిపై శాస్త్రి మంతనాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : బుధవారము నుంచి యుద్ధాన్ని విరమించవలసిందిగా, భారత్ పాకిస్తాన్‌లను కోరుతూ ఐక్యరాజ్యసమితి భద్రతామండలి ఆమోదించిన తీర్మానాన్ని గురించి ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి నేటి సాయంకాలము మంత్రివర్గంలోని సీనియర్ సభ్యులతో సమాలోచనలు జరిపినట్లు తెలియవచ్చింది.

మంత్రివర్గానికి చెందిన అత్యవసర వ్యవహారాల పరిశీలక సంఘం సమావేశంకూడా నేడు జరిగింది. శ్రీముఖం గడువును పెంచుతూ చైనా పంపిన మరొక లేఖను గురించి ఈ సమావేశంలో పరిశీలించి, చైనాకు సంపే సమాధానం స్వరూపానికి తుదిరూపాన్ని ఇచ్చినట్లు తెలుస్తున్నది.

కులమత పార్టీ వివక్షత లేకుండా ప్రభుత్వానికి రాష్ట్రప్రజల అండదండలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 21 :

దేశరక్షణకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ఆంధ్రప్రదేశ్ పౌరులు కులమత భాషా వర్గ పార్టీ వివక్షతలు లేకుండా తమ పూర్తి మద్దతును తెలియజేస్తున్నారు.

ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు—ఎవరేమిటి—అన్ని తెగవారూ మేము మన దేశభక్తిని నిరూపించుకున్నారు. పంచు నిద్రాహారాల కార్యకలాపాలు అరచేతుడంలో అనేక సంస్థలు సమిష్టిగా కృషి చేస్తున్నాయి. రక్షణనిధి, రక్తదానం, బట్టలు, మందులు, బిస్కట్లు, ముస్తగు విరాళాలు ఇవ్వడానికి అశేష ప్రజానీకం ముందుకు వస్తోంది.

హైదరాబాద్, సికింద్రాబాద్, కాజీపేట రైల్వే స్టేషన్‌లలో కాంటీన్‌లను ఏర్పాటు చేసి, ఈ స్టేషనుద్వారా సరిహద్దులకు వెళ్లే జవానులకు ఉచితంగా రొట్టె, టీ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ పంజాబీ సభ నిశ్చయించింది. ఒకటి, రెండు రోజులలో కాంటీన్‌లను ఏర్పాటు చేస్తారు. ఈ సభవారు జవానుల సంక్షేమ నిధికి 10 వేల విరాళం ఇవ్వాలనికూడా నిశ్చయించింది.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆధ్వర్యంలో వివిధ సంఘాలలోనుగల ఒకటిన్నర లక్షలమంది కార్మికులు ఒక రోజు వేతనాన్ని రక్షణనిధికి జవానల సంక్షేమ నిధికి విరాళం ఇవ్వాలని నిశ్చయించారు.

ఆంధ్రప్రదేశ్ ద్రాక్షతోటల యజమానుల సంఘంవారు రక్షణనిధికి రు. 3 వేలు ఇవ్వాలని నిశ్చయించారు.

రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ ఉద్యోగుల సంఘ కార్యనిర్వాహకవర్గం శ్రీ ఎం. ఎల్. అంజయ్య అధ్యక్షతను సమావేశమై ఈ నెలలో ఒకరోజు వేతనాన్ని రక్షణ నిధికి ఇవ్వవలసినదిగా పనివారికి విజ్ఞప్తి చేసింది.

ప్రాథమిక పారిశ్రామిక సహకార సంఘాల ప్రతినిధులు, ఇక్కడ సమావేశమై రక్షణకు సంబంధించిన సామగ్రిని ఉత్పత్తి చేయడానికి 24 గంటలూ పనిచేస్తామని ప్రతిజ్ఞ తీసుకున్నారు.

ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో తమ ధర్మాన్ని నిర్వర్తిస్తామని హైదరాబాద్ కిరాణా వర్తక సంఘంవారు ప్రభుత్వానికి హామీ ఇచ్చారు.

వైస్‌ఛాన్సలర్లకు విద్యార్థుల విజ్ఞప్తి

యుద్ధరంగానికి వెళ్లేందుకు విద్యార్థులకు తగిన సౌకర్యాలు కలుగజేయవలసిందని, రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్స్‌కు విద్యార్థి నాయకులు శ్రీ కె. సుందరరావు, శ్రీ ఎస్. సుదర్శనరావు విజ్ఞప్తి చేశారు.

యుద్ధ కృషికి తోడ్పడేందుకు కదనరంగానికి వెళ్లే విద్యార్థులకు మద్రాసు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్లు కొన్ని సదుపాయాలు కలుగజేశారని వీరు పేర్కొంటూ, మాతృదేశ సంరక్షణ కోసం ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు కొంత మంది ప్రాణాలను త్యాగం చేయడానికి సిద్ధముగా ఉన్నారని అన్నారు. వీరిని వలంటీర్లుగా యుద్ధరంగానికి పంపాలని కోరారు.

67 సంస్థల దీక్ష

యువకులకు సంబంధించిన 67 సాంఘిక సాంస్కృతిక, ఆటల సంస్థల ప్రతినిధులు ఇక్కడ సమిష్టిగా సమావేశమై పాకిస్తాన్ దురాక్రమణను ఖండించారు.

బంటసగరాలలోని వివిధ యువ సంఘాల రక్షణ కార్యకలాపాలను సమన్వయం చేసేందుకు యువ పౌర రక్షణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా నిశ్చయించారు.

ఇదివరలో చైనా దురాక్రమణ జరిగినపుడు ప్రభుత్వం నెలకొల్పిన పౌరరక్షణ శిక్షణ సంస్థ యిప్పుడు పౌర రక్షణలో శిక్షణ యిచ్చే వారిని తరిఫీదు చేసే కార్యక్రమంలో నిమగ్నమైంది. ఈ సంస్థ ప్రిన్సిపాల్ శ్రీ శివకుమార్‌లాల్ (పోలీసు అడిషనల్ ఇన్‌స్పెక్టరు జనరల్) పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ 14 బళాలుగా యిప్పటికి 347 ఆఫీసర్‌లకు శిక్షణ యివ్వబడింది అని తెలియ చేశారు. అవసరమేర్పడితే జంటనగరాల పౌర రక్షణకు 40000 మంది అవసరం అన్నారు.

నగరంలోని అనేక సంస్థల వారు పౌర రక్షణ పొందటానికి యీ సంస్థకు వస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయ ఉద్యోగులు 500 మంది నిన్నటి నుంచి శిక్షణ పొందుతున్నారు. ఈ సంస్థలో వివిధ జిల్లాల ఆఫీసర్లకు శిక్షణ యివ్వటమే కాక, యితర సంస్థలకు సంఘాలకు కూడా ప్రాథమిక పౌర రక్షణ శిక్షణ యివ్వటానికి యీ సంస్థ ఉద్యోగస్తులను పంపుతారు.

ప్రజలలో ఉత్సాహాన్ని రేకెత్తించటం కోసం జంట నగరాలలో వివిధ ప్రాంతాలలో పోలీసులు బెంధా ఊరేగింపులు గత రెండు రోజులు ఏర్పాటు చేశారు. పోలీసు దళం, హోంగార్డులు పూర్తిగా యీ ఊరేగింపులలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో పోలీసు కమిషనరు శ్రీ దర్బార్లాసింగ్ ప్రసంగిస్తూ 16 వ తారీఖునుండి ప్రదేశపెట్టిన అసంపూర్ణ బ్లాక్‌అవుట్ చాలా జయప్రదంగా ఉందని ప్రజలు సంతృప్తికరంగా సహకరించారని ప్రకటించారు. ఈ 'బ్లాక్‌అవుట్' నిబంధనలను ఎవ్వరు అతిక్రమించకుండా సంచార పోలీసు దళం ఎప్పటికప్పుడు గమనించటానికి గస్తీ తిరుగుతూ ఉన్నారు.

అవసరమొచ్చినప్పుడు సంపూర్ణ బ్లాక్‌అవుట్ ప్రవేశ పెట్టటానికి ప్రస్తుతం అమలు చేయబడిన 'బ్లాక్‌అవుట్' క్షిణగా ఉండగలదని ఒక ప్రతినిధి వివరించారు.

నాథులా పద్దకాలువలు

(1 వ పేజీ తరువాయి)

17 మైళ్ల దూరంలో ఉన్నది.

డెమ్‌ఛోక్‌కు తూర్పుగా ఉన్న ఛాంగ్ ప్రాంతంలో సెప్టెంబర్ 18వ తేదీ రాత్రి దీపాలు కన్పించాయని ఆలస్యంగా అందిన వార్తవల్ల తెలియ వచ్చింది.

గాంగ్‌టక్ వార్త

నాథులా, జేలెప్లా, తదితర ప్రాంతాలలో పరిహద్దుల వద్ద చైనీయులు కందకాలను త్రవ్వుతున్నారని గాంగ్‌టక్ నుంచి వార్త వచ్చింది.

చైనా సైనికులు నేటి ఉదయం గాంగ్‌టక్—నాథులా రహదారి కొన మీదుగా సిక్కిం భూభాగంలోనికి చొచ్చుకొని వచ్చారు. ఇక్కడే ప్రత్యేకయ ప్రధాని నెహ్రూ, స్పష్టంగా గుర్తించబడిన సిక్కిం టిబెట్ అంతర్జాతీయ పరిహద్దుకు లోపల ఒక శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు.

దాదాపు నూరు మంది చైనా సైనికులు ఈ ప్రాంతంలో చొచ్చుకొని రావడంతో మన బలాలు ముందు అక్కడ మంచి ఉపసంహరించుకొన్నాయి. కొంత సేపు ఉభయ పక్షాల మధ్య కాల్పులు జరిగాయి. అనంతరం రెండు దేశాల సైనిక దళాలు తమ పూర్వస్థానాలకు మరలిపోయాయి.

సిక్కింలో కట్టుదిట్టమైన పౌరరక్షణ చర్యలు

సిక్కిం— టిబెట్ సరిహద్దులో చైనా దళాలు కవ్విస్తూ కాల్పులు జరుపుతున్నందున గాంగ్‌టాక్‌లో పౌరరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసికొంటున్నారని సిక్కిం అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది.

ఒక సిక్కిం ఉన్నతోద్యోగిని పౌరరక్షణ కమిషనర్‌గా నియమించారు.

గాంగ్‌టాక్‌లో గత రాత్రి బ్లాక్‌అవుట్ అమలు చేశారు. ఈ పట్టణంలో యీ చర్య తీసికొనడం ఇదే ప్రథమం. అవసరమైన చోట్ల కందకాలను త్రవ్వుతున్నారు. పౌరరక్షణ కార్యక్రమాలలో పాల్గొనేందుకు స్వచ్ఛందంగా సిక్కిం పౌరులు విశేషంగా ముందుకు వస్తున్నారు.

గాంగ్‌టాక్‌లోని మహిళలు గత ఆదివారం నాడు ఒక విందు ప్రదర్శనను ఏర్పాటు చేసి సైనిక శ్రేయోనిధికి రు 3500 ప్రోగు చేశారు.

చైనా శ్రీముఖంపట్ల కైరో ఆందోళన

పెకింగ్ రాయబారికి ఆలీసబ్రి స్పష్టీకరణ

కైరో, సెప్టెంబర్ 20 : భారత్‌కు పంపిన శ్రీముఖంపట్ల తమ ఆందోళనను చైనా ప్రభుత్వానికి ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం తెలియజేసింది.

అరబ్ రిపబ్లిక్ ప్రధాని ఆలీసబ్రి నిన్న రాత్రి చైనా రాయబారి చెన్‌చియాకాంగ్‌ను పిలిపించి తమ ప్రభుత్వం వైఖరిని తెలియజేశారు.

భారత రాయబారి శ్రీ ఎస్. ఎస్. హక్సార్ శ్రీ సబ్రిని నిన్నరాత్రి కలుసుకుని ప్రధాని శ్రీ శాస్త్రిసందేశ శ్రీ నాసర్‌కు ఒక సందేశాన్ని అందజేశారు. ఆ పిమ్మటనే శ్రీ సబ్రి చైనా రాయబారిని పిలువనంపారు.

—:o:—

భారత్‌కు చమురు సరఫరా ఆపలేదని ఇరాను వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : భారత్‌కు చమురు సరఫరాలను నిలిపివేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించుకున్నదన్న వార్తలు అసత్యమని ఇరాన్ రాయబారి నేడు భారతవిదేశ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్‌కు వివరించారు.

పాకిస్తాన్‌కు ఇరాన్ ఎట్టి ఆయుధాలను సరఫరా చేయలేదనీ, కారుణ్య దృష్టితో నిత్యావసర వస్తువులు కొన్నింటిని పంపిందనికూడా ఆ రాయబారి వివరించినట్లు తెలుస్తున్నది.

—:o:—

పాక్ సాయుధమూకల కేంద్రీకరణ

జైపూర్, సెప్టెంబరు 20 : గంగానగర్‌లోని అభిముఖంగా పశ్చిమ పాకిస్తాన్‌లోని భావల్‌నగర్‌లో పాకిస్తాన్ సాయుధ మూకల కేంద్రీకరణ పెర్గ ఎత్తున జరుగుతున్నట్లు ఇక్కడకు వార్తలు అందాయి.

వేడ భర్తలు

స్వదేశీ యువకులకు సర్వజ్ఞులు సంస్థలు భాష్యమును నీరు యిచ్చి ప్రజలిచ్చిన వైదికవర్గ మహాసభలు. నం. ఎం. 3-60; నివాసములు రిజ్జ్ : రేపాల్యశాస్త్రి 31-5-1003; నారాయణగూడ, హైదరాబాద్-29.

కావలెను

మా ప్రత్యేక 10 శాంక్షన్ మూలకు సోల్ ఏజన్సీ బ్యాటర్స్ గా పనిచేయుటకు సుస్థిరమైన సూలు ఏర్పాటులుండి వర్తకులు కోరబడుచున్నవి. అప్లికేషన్ పరిశీలనలు నిబంధనలు ఇంగ్లీషులో వ్రాయండి

M/s Chandrapraba CottegeSpinning Mills. Chittode P.o (Via ErodeSRy)

రిజిష్టర్డు ఉబ్బసం హిమాలయన్ మూలికా క్షిణ పాయసం (ఫిరి)లో 10-10-65 పొర్ణమిదాకు పుచ్చుకుంటే ఉబ్బసం. లొమ్ముపడేశం, ఉపిరాడకపోవుట, మొదలైనవి పూర్తిగా నయమగును. బాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager. Shri Mahatma Sidh Baba Seva Ashram P O. Chitrakot, U. P

కావలెను

నెలకు 120 రు.నుండి 160రు.వరకు జీతములుగల అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, సిగ్నలర్లుగను, P.U.C. S. S. L. C., H S. C. or S. S. C. పరీక్షలలోనులేకలప్పిన పట్టభద్రులందే శిక్షణకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అప్లికేషన్ ఫారానికి ప్రాస్పెక్టస్‌కు రు. 1—50 ఎం. ఒ.చేయు ఎలేను. శిక్షణకాలవ్యవధి 60పనిదినములు ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి

Manager, Telegraphic Training Centre, Bellary, (Regd. by the Delhi Commercial University)

అనేక వ్యాధుల మీద పని చేయు ఒకే దివ్యౌషధం

శివమాణిక్యప్రసాద్ 80 బిళ్లలు రు 15/- స్పెషల్ క్లాసు రు 25/

ఈ క్రింది వ్యాధులు తగ్గించుటలో అతిశయించి నశక్తిగల మందులిమాత్రం,సుగర్ (Diabetes) రక్త పోటుతగ్గించి పరమునులకు విశేషబలం చేయును.

మేహమచ్చలు, చెవుదగుర్లు, వాపులు, పవమేహం, చర్మవ్యాధులు, కీళ్ల నొప్పులు, పోట్లు, పైల్సు, మూలశంఖ, భగందరం, స్త్రీల తెల్లకుసును, అజీర్ణం, మలబద్ధం పోగొట్టి నరములకు విశేష బలం చేయును.

డాక్టరుగారు 65 సెప్టెంబరు నెలలో ఈ క్రింది విధంగా సర్వటంతురు:—

కర్నూల్ : 22—9—65 వేంకటేశ్వర హోటల్ బస్సుస్టాండు
అదోని : 23—9—65 మద్రాసుకేఫే
బళ్లారి : 24—9—65గార్డన్‌హోటల్
అనంతపురం : 25—9—65, శాంతినివాస్ రిక్రెటింగ్ రూమ్సు
హిందూపురం :26, సంజాండేశ్వర బిల్డింగ్సు
కాకినాడ : 30, మంత్రిప్రగడవారిసత్రం

సంప్రతింపు వేళలు ఉ 7గం-సా. 4 గం వర్కు. పరీక్ష ఫీజు రు 3/—లు

డా॥ పెద్దింటి శివప్రసాదశాస్త్రి, పైగ్రాం రోడ్, రాజమండ్రి.1

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

పూర్వపు STU

(ఆంధ్రప్రదేశ్ మోటారు వెహికిల్సు యాక్టు 1964 లోని సెం 68 నిబంధన)

ఈ క్రింద షెడ్యూల్ I లో తెలుపబడిన ప్రదేశము/ప్రాంతము ప్రజావసరమునకై, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వారి సమర్థనీయమగు, దాటింపుగల, మరియు లాభదాయకముగ నుండుటకు, యితర మార్గములతో పోల్చగా చలనమున్నదను ట్రాన్స్‌పోర్టు సర్వీసు నిర్వహించుటయు అభిప్రాయము స్టేట్ ట్రాన్స్‌పోర్టు సంస్థ కలిగియున్నది.

పై పేర్కొనబడిన రోడ్ ట్రాన్స్‌పోర్టు సర్వీసు ఈ క్రింది షెడ్యూలు II లో తెలుపబడిన నియమము తయారుచేయబడి, దాని 1959 మోటారు వెహికిల్స్ యాక్టు సెక్షను68—ఎ ప్రకారము ప్రజలకు నిలుపబడిన నిమిత్తము యిందు ప్రచురింపబడుచున్నది.

షెడ్యూలు I

నిర్దేశించబడిన మార్గము.	విజయవాడ బస్టాండు(పడమట) నల్లగొండ, యర్రగొండపాలెం, లోకపల్లి.

షెడ్యూలు II

1. మార్గము (పయలుదేరు స్థలము, గమ్యస్థానము, మార్గ మధ్యమగల ముఖ్య స్టేషనులు మరియు దూరము.)	విజయవాడ బస్టాండు(పడమట) నల్లగొండ, యర్రగొండపాలెం & లోకపల్లి—101 కిలోమీటర్లు.
2. ప్రయాణము(మార్గ మధ్యలో, పయలుదేరు స్థలము, గమ్యస్థానము, మధ్యగల ముఖ్య స్టేషనులు, మార్గము యొక్క దూరం.)	— —
3. లగేజ్ సర్వీసు లేక మఫిషియల్ సర్వీసు లేక రెండునా ?	మఫిషియల్ సర్వీస్.
4. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికముగ లేక మరియొక విధముగా మినహాయించని స్టేట్ ట్రాన్స్‌పోర్టు సంస్థచే నడుపబడిన గరిష్ట మరియు కనిష్ట సంఖ్యలోగల బండ్ల.	యర్రగొండపాలెం — మార్కాపురంల మధ్య ప్రస్తుతము సర్వీసులు నడుపుచున్న వ్యక్తులను తప్ప యితరులను పూర్తిగా మినహాయించి ఈ క్రింది బండ్లను నడపవలసి యున్నారు. (ఎ) గరిష్ట సంఖ్య—2 (బి) కనిష్ట సంఖ్య—1 (సి) టైప్ — పల్లాన్ (డి) కెపాసిటి —49 సీట్లు.
5. ఇతర వ్యక్తులను పూర్తిగాను, పాక్షికముగాను లేక మరియొక విధముగా మినహాయించి, స్టేట్ ట్రాన్స్‌పోర్టు సంస్థచే నడుపబడిన గరిష్ట మరియు కనిష్ట సంఖ్యలో బస్సులు.	యర్రగొండపాలెం — మార్కాపురంల మధ్య ప్రస్తుతము సర్వీసులు నడుపుచున్న వ్యక్తులనుతప్ప యితరులను పూర్తిగా మినహాయించి ఈ క్రింది బస్సులు నడపవలచినారు. (ఎ) గరిష్ట సంఖ్య—2 (బి) కనిష్ట సంఖ్య—1
6. ప్రత్యేక సమయములలో సర్వీసులను సక్రమముగా నిర్వహించుటకుగాను లీజర్వులో యుంచవలచిన బండ్ల సంఖ్య.	— —
7. బండ్లను నిలిపియుంచుటకు మెయింటెనెన్సు, మరమత్తులకై చేయబడు సౌకర్యములు.	ప్రస్తుతము మార్కెట్లలోగల డిపో బస్సులు నిలిపియుంచుటకు, మెయింటెనెన్సు, మరమత్తులకు ఉపయోగపడగలదు.
8. ప్రయాణికుల సౌకర్యము, మరియు వసతికొరకు చేయబడు ఏర్పాట్లు.	ముఖ్యమైన కూడలి ప్రాంతములలో బస్‌స్టేషనులు, వేసైడ్ షెల్టర్లు నిర్మించవలచిన ముఖ్య మైన కూడలి ప్రాంతములలో సైడ్‌షెల్టర్ బోర్డులు వుంచుటకు ఏర్పాట్లు చేయబడును.
9. మార్గములగల బస్‌స్టాండులలోను, హాల్టింగ్‌లలోను, బస్సుల లాకులు తెలియజేయుటకు చేయబడు ఏర్పాట్లు.	బస్‌స్టేషన్లు నిర్మించదలచిన ముఖ్య మైన కూడలి ప్రాంతములలో సైడ్‌షెల్టర్ బోర్డులు వుంచుటకు ఏర్పాట్లు చేయబడును.
10. ప్రయాణికులలోబాటు ఇతర లగేజి అనుమతింపబడునా ?	ప్రయాణికులు మరియువారిస్వంతలగేజితోపాటు,న్యూస్‌పేపర్‌పార్సెల్లు, అన్ అకంపెయిన్డ్ పార్సెల్లు పోస్టల్ మెయిల్‌బాగ్‌లు అనుమతించబడును.
11. స్టేట్ ట్రాన్స్‌పోర్టు సంస్థచే యిన్వు దలచిన యితర సదుపాయములు.	— —

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ (స్టేట్ ట్రాన్స్‌పోర్టు సంస్థ) నుషిరాబాద్, హైదరాబాద్.(14-9-1965)

సం) వి. పి. రామారావు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,

ప్రత్యేక ప్రయోజనానికి ప్రత్యేకమైన ఉక్కు

1946లో ప్రప్రథమముగా టాటా ఉక్కు కర్మాగారమువారు డైనమోగ్రేడ్ ఎలక్ట్రికల్ ఉక్కు రేకులను వ్యాపార నరళిలో తయారు చేయడం మొదలుపెట్టారి. నేటికినీ వారొక్కరే మన దేశములో యీ రేకులు తయారు చేయుచున్నారు. విద్యుత్ కర్మాగారములకు ముడి పదార్థమైన ఈ ఉక్కు రేకులు స్వదేశీ ఉత్పత్తివల్ల పంకా, విద్యుత్ మోటారు కర్మాగారముల అభివృద్ధికి బాగుగా తోడ్పడుటయేగాక స్విచ్‌గేర్, రేడియో రిసీవర్లు, బోల్టు, ఫ్లోరెసెంట్ దీపాల ఉత్పత్తికి హెచ్చరిక అయినది.

జమ్షెడ్‌పూర్ రిసెర్చ్ అండ్ కంట్రోలు లాబొరెటరీ వారు డైనమోగ్రేడ్ ఎలక్ట్రికల్ ఉక్కు రేకులను ఉత్పత్తి చేయుట సాధ్యమగుటకు దారి చూపించారు. చిన్న తరహాగా 1925లో మొదలుపెట్టిన ఈ రిసెర్చ్ అండ్ కంట్రోల్ లాబొరెటరీ వారు ఇప్పుడు సర్వ సామగ్రితో సమకూడిన రసాయన, లోహసాధన శాస్త్రము (మెటలర్జీ), రిఫ్రాక్టరీ అనెడి మూడు విభాగములను కలిగియున్నది. అక్కడ లోహసాధన శాస్త్రములో శిక్షణ పొందినవారు భారతదేశములోని ఉక్కు నిర్మాణ సామగ్రిపై పరిశోధన చేయుటకు నిర్వహణయందలి సమస్యలను తీర్చుటకు ఉత్పత్తి అయిన ఉక్కు నాణ్యతను పరిశీలించుటకును, తోడ్పడుచున్నారు

టాటా స్టీల్



The Tata Iron and Steel Company Limited

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)

శ్రీశైలముప్రాజెక్టుసర్కిల్ (సివిల్). శ్రీశైలముప్రాజెక్టుకాలనీ

టెండరు నోటీసు నెం 13/65-66

ఈ దిగువ నుదహరించిన పనికిగాను సీలువేసిన టెండర్లు కె2 ఫారములో శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిలు) సూపరింటెండింగ్ యింజనీరువారిచే శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలో వారి ఆఫీసు నందు 1—10—65 తేది సాయంత్రం 4—00 గంటలవరకు తీసికొనబడును.

వరుస నెం.	పని పేరు	ధరావతు	టెండరు ఫారముల ఖరీదు	కాంట్రాక్టు కాల పరిమితి
		రు.	రు.	
1.	సి. క్యు. I క్వారీలో వోవరుబర్డను తొలగించి 1 ఘ. అ. న

రైతులకు పంటలపై అప్పు ఇచ్చే పథకం

వచ్చే జూన్ నుండి రాష్ట్రంలో అమలు జరుగుతుందని మంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 20:

1966 జూన్ నెలనుండి రాష్ట్రంలోని రైతులకు పంటపై అప్పులు యిచ్చే పథకాన్ని ప్రభుత్వం అమలు జరుపుతుందని సహకార శాఖామంత్రి శ్రీ తోట రామస్వామి వెల్లడించారు.

'ఆంధ్రపత్రిక ప్రతినిధి'తో ఆయన మాట్లాడుతూ యీ పథకం వలన పంట సమయంలో రైతులకు ఎంతో సహాయం జరుగుతుందని, ఆహారోత్పత్తి పెరుగుతుందని, రైతులలో పొదుపు పెరుగుతుందని వివరించారు.

అటు తరువాత సహకార పంపుల రిజిస్ట్రారు శ్రీ బి. ఎస్. రామన్ 'ఆంధ్రపత్రిక' ప్రతినిధితో మాట్లాడుతూ రాష్ట్రంలోని పంటల విషయమై రాష్ట్రంలోని కేంద్ర సహకార బ్యాంకులు పరిశీలన జరపాయని అన్నారు. ఈ బ్యాంకులలోని సిబ్బందిని కూడ ప్రభుత్వం పెంచినట్లు ఆయన అన్నారు.

రిజర్వు బ్యాంకు సూచించినట్లుగా యీ పథకం అమలు జరిపినప్పుడు బ్యాంకుల నుండి రైతులు అప్పులు తీసుకొనేందుకు యిప్పుడు వున్న విధానమే మారిపోగలదని ఆయన అన్నారు.

వ్యవసాయదారులకు పెద్ద మొత్తంలో అప్పులు యివ్వటం జరుగుతుంది. ఇకపై రైతులు విక్రయించే ధాన్యం ప్రతి పదికగా కూడ అప్పులు యివ్వటం జరుగుతుంది. ఈ పథకం ప్రకారం పంట కాలం మొదలు అయ్యేటప్పుడే లాంఛనరూపంలోనే యీ అప్పులు యివ్వ బడుతాయి. కోతల కాలం పూర్తి అయిన తరువాత రైతులు యీ అప్పులు తీర్చ వలసి ఉంటుంది.

రైతుల పండించే పంటలను బట్టి ప్రభుత్వం మంజూరు చేసే మొత్తాలు మారుతుంటాయి. ఉదాహరణకు చెరకు పండించే రైతుకు ఎకరానికి 850 రూపాయల అప్పు అవసర మవుతుంది. అట్లాగే వరి పండించే వారికి ఎకరానికి 250 రూపాయలు అవసర మవుతుంది. సంవత్సరానికి 200 కోట్లు రూపాయలు అప్పులు రైతులకు అవసర పరాతాయని శ్రీ రామన్ వివరించారు.

ప్రభుత్వం రూపొందించిన పంటలపై అప్పుల పథకం ప్రకారం చేసే సంవత్సరం 30 కోట్ల రూపాయలు రైతులకు అప్పుగా పంచటానికి ప్రభుత్వం మంజూరు చేస్తుంది. వాస్తవ ప్రణాళికా కాలంలో యీ మొత్తాన్ని సంవత్సరానికి 60కోట్ల రూపాయలకు పెంచటం జరుగుతుందని సహకార సంఘాల రిజిస్ట్రారు చెప్పారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50: సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30 సా॥ 6: రా॥ 9

గురువారం: సెప్టెంబరు 23

హైదరాబాద్ -ఎ
405.4 మీ

ఉ:6.30 మంగళాలం 6.45 భక్తిరంజని 6.55 మాక్తి ముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 ఎస్. జయలక్ష్మి 7.45 సంగీతకళ్ళ 8.15 సంకీర్తనం 8.30 విజయవాడవారి 11.45 పాటశాలకు.

మ:12.30 కార్మికుల కార్యక్రమము 1.30 చిత్రపద్యే 2.00 సుగం సంగీత 2.20 భీమ్‌సేన్ జోషి.

సా:5.30 స్థానిక ప్రకటనలు 5.35 గ్రామలక్ష్మి 6.00 పద్యపఠనం 6.15 ప్రాంతీయవార్తలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 విశేషాలు 7.30 చతురంగం 7.45 ప్రకటింపబడును 9.30 అ. భా. కార్యక్రమము 10.35 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ బి
విశాఖపట్నం:322.6 మీ
89.42 మీ

ఉ:6.30 ఎ వరె 8.00 ఎ వరె 11.45 ఎ వరె.

మ:12.30 ఎ వరె 1.00 ఎస్. జయలక్ష్మి 1.30 ఎ వరె 2.10 గానమధు.

సా:5.30 ఎ వరె 7.15 ఎ వరె 8.30 ఎస్. జయలక్ష్మి 8.55 ఎ వరె 9.30 ఎవరె 10.35 ప్రసారసమాప్తి.

విజయవాడ
357.1 మీ

ఉ:6.30 శుభోదయం 6.45 భక్తిరంజని 6.55 మాక్తిముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 సంగీతకళ్ళ 7.45 చల్లపల్లి కృష్ణమూర్తి 8.30 క్లారినెట్

మ:12.05 లలిత సంగీతం 12.15 వార్తలు- వ్యాఖ్యలు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 క్లారినెట్ 1.30 వాద్య సంగీతం

సా:5.30 స్థానిక ప్రకటనలు 5.35 గ్రామలక్ష్మి 5.50 బాలవిహార 6.00 పద్యపఠనము 6.15 ప్రసంగాంశం 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 విశేషాలు 7.30 చతురంగం 7.45 పిల్లలసంగీతం 8.00 వాద్య బృందం 9.30 అ. భా. కార్యక్రమము 10.35 ప్రసార సమాప్తి.

మద్రాస్ ఎ
416.7 మీ

ఉ:6.30 మంగళం 6.40 తుది ప్పాడల్‌గల్ 7.00 వాద్య సంగీతం 7.15 త. వా 7.30 సంగీతామృతం 8.00 మధుర గీతం

మ:12.00 కార్మికుల కార్యక్రమము 1.00 పాల్వాట్ వి. ఎ. సుబ్బరాం 1.30 వాద్యగోష్ఠి 1.50 గీతమంజరి 2.00 త.వా.

సా:5.30 గ్రామసంగీతం 6.15 పెయిరి కుట్టుగల్ 6.20 మధుర గీతం 6.40 పాదువోక్కు 7.00 చిత్రగానం 7.15 త.వా 7.30 వ్యవసాయదారులకు 8.00 అయ్యలూర్ కృష్ణన్ 9.30 అ. భా. కార్యక్రమము 10.30 ప్రసార సమాప్తి.

మద్రాస్ బి
211.3 మీ

ఉ:6.30 ఎ వరె 6.45 ఎ వరె 7.15 సంగీత మంజరి 7.30 ఎ వరె

మ:1.00 మహిళా మండలి 2.00 మధుగీతం

సా:5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వరె 6.35 గ్రామ సంగీతం 7.15 వాద్య సంగీతం 7.30 గీతమాలిక 8.15 అంజలి 9.30 అ. భా. కార్యక్రమము 10.35 ప్రసార సమాప్తి.

ఆంధ్రలో ప్రత్యేక రేషనింగ్ విభాగం

హైదరాబాద్, సెప్టెంబర్ 18—జంటనగరాలలోను, లక్షపైగా జనాభాగల పట్టణాలలో త్వరలో ప్రవేశపెట్టనున్న రేషనింగ్ నిర్వహణకు ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయబడవచ్చునని రాష్ట్ర ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నేడు తెలిపారు.

ఉరీ—పూంచ్ మలుపులో పాకిస్తానీ స్థావరాలపై మన మోర్టార్ ఫిరంగులు కాల్పులు సాగిస్తున్న దృశ్యం.

ఆసియాలో చైనా రహస్యాల వ్యాపారాలు

భారత్ పాక్‌యుద్ధ పైత్యంలో వ్యాఖ్యలు

రోమ్, సెప్టెంబర్ 19: ఆసియాలో చైనా కమ్యూనిజం విస్తరణకు పాకిస్తాన్ చక్కని స్థావరంగా రూపొందినట్టు ఇప్పుడు దృష్టపడిపోయిందని, ఇటలీ పత్రికలు లన్నీ సంపాదకీయాలు వ్రాశాయి. అంతర్జాతీయంగా "విబంధ" విధానాన్ని అనుసరిస్తున్న భారత్, చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి రష్యా ఆయుధ సహాయాన్ని పొందడం నూతన పరిణామమని రోమ్‌నుంచి వెలువడే "ఇల్‌మెస్సగ్గిరో" పత్రిక వ్రాసింది. చైనా—రష్యా వివాదంలో కాశ్మీర్ ఒక పావుగా మారుతున్నదన్న అభిప్రాయాన్ని కూడా ఈ పత్రిక వెల్లడించింది.

ఆసియాలో ఎక్కడ అవకాశం వుంటే అక్కడ ద్వేషాన్ని, పోటాన్ని రెచ్చగొట్టడం చైనావనిగా వుందని, అందుకు భారత్—పాక్ పోరాటంలో చైనా జోక్యం ఒక నిదర్శనమని, టూరిన్ నుంచి వెలువడే లాగెజిట డెల్ పెపోలో అనే పత్రిక వ్రాసింది.

'ఇరుగు పొరుగు వారి మధ్య తగాదాలు పెంచి, చీలికలుతెచ్చి— ఉభయులను జయించవచ్చు, తన ఉద్రగాలుగా వుండిపోయే విధానాలను స్టాలిన్ అనుసరించాడు. ఆ బాటనే చైనా కూడా ఇప్పుడు ఆసియాలో నడుస్తున్నది. స్టాలిన్‌వలె చైనా కూడా విజయం పొందితే, ఆసియాఖండం మొత్తంగా కమ్యూనిస్టు సామ్రాజ్యంలో భాగం అయిపోతుంది. చిక్కనైనా కాశ్మీర్ ఈ వ్యూహానికి కీలకం వంటిది. దానిపరిష్కార ఫలితం హిమాలయ ప్రాంతంలో భవిష్యత్తును నిర్ణయిస్తుంది" అని ఫ్లారిన్స్‌నుంచి వెలువడే లాజినో పత్రిక వ్రాసింది.

"చైనా బహిరంగంగా పాకిస్తాన్‌కు సహాయపడుతూ వుంది. రష్యకు ఎటువంటివాళ్ళతోచడంలేదు. అమెరికా, బ్రిటన్‌లకు స్పష్టమైన విధానం వున్నట్టు కనిపించదు. సమితి రాజీ ప్రతిపాదనలు భారత్—పాక్‌లు అంగీకరించడంలేదు. అయినా ఇక్కడ చైనాను నిరోధించడంలో అమెరికా—రష్యలకు ఉమ్మడి లక్ష్యం వుండడం గమనార్హం" అని నేపుల్స్ నుంచి వెలువడే మాటింగ్ పత్రిక వ్యాఖ్యానించింది.

"ఈ పోరాటంతో భారత్ అలిసిపోవడాన్ని, ఆసియాలో దాని పాటి తనకులేకుండా చేసుకోవడాన్ని ఇప్పుడు కమ్యూనిస్టు చైనా లక్షిస్తున్నది" అని సోషలిస్టు పత్రిక అవంటీ వ్రాసింది.

"ఏమైనప్పటికీ ఈ దఫా పాకిస్తాన్‌ద్వారా చైనా కొనసాగిస్తున్న వ్యూహాన్ని అమెరికా—రష్యలు చూస్తూ పూరుకోవు" అనే నమ్మకాన్ని బోలోగ్నా నుంచి వెలువడే ఇల్‌రెస్టొడెల్ కార్లినో పత్రిక వ్యక్తం చేసింది.

—:o:—

ముఖ్యావసరాలకే కిరోసిన్ వినియోగం

కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వు

ఉల్లంఘించినవారికి జైలుశిక్ష

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16: వంట చేసుకొనటానికి, దీపాలు వెలిగించుకోవటానికి మినహా, మరెందుకూ కిరసనాయిలు వినియోగించరాదని, భారత ప్రభుత్వం, దేశ రక్షణ నిబంధనల క్రింద ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ ఉత్తర్వులు ధిక్కరించే వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష గాని, జరిమానాగాని, రెండూ గాని విధించటం జరుగుతుంది.

ఇతర ముఖ్యావసరాలకు గాను, కిరోసిన్ వినియోగానికి ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా అనుమతినిచ్చే అధికారం, రాష్ట్ర ప్రభుత్వాలకు యివ్వబడింది.

ప్రభుత్వం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పై విషయాలు తెలియజేయబడినాయి. హ్యాప్పీ-కిరోసిన్ నూనెవంటివాటిలో కిరోసిన్ కలుపుతున్నట్లు వార్తలు అందుతున్నాయనీ, ఇలాంటి కల్తీవల్ల వాహనాల ఇంధనపు సిస్టమ్‌కు నష్టం కలగటమే కాక ముఖ్యావసరాలకు వినియోగించవలసిన కిరోసిన్‌కు కొరత ఏర్పడుతుందనీ ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

మండలి తీర్మానానికి అనుగుణంగా కాల్పుల విరమణ సంభవం

సమితి దౌత్యవర్గాల అశాభావం

ఐక్యరాజ్యసమితి కార్యాలయం, సెప్టెంబర్ 20: భారత, పాకిస్తాన్ పోరాటంలో 48 గంటలలో కాల్పుల విరమణ జరగాలంటూ భద్రతా మండలి చేసిన తీర్మానాన్ని ఈ రెండు దేశాలు అమలుజరుపుతాయనే సమితిలో దౌత్య ప్రతినిధులు నేడు తమ విశ్వాసాన్ని వెల్లడించారు.

మండలి తీర్మానాన్ని ఈ రెండు దేశాలలో ఏ ఒక్కటయినా అమలు పరించకపోతే సమితి నిబంధనావళిలోని 25వ సూత్రాన్ని అతిక్రమించినట్లేనని పరిశీలకుల భావన. మండలి చేసే తీర్మానాలను, నిర్ణయాలను సమితిలోని సభ్యులంతా అమలు పరచి అగౌరవపరచని ఈ సూత్రం పేర్కొంటున్నది.

ఇప్పటికంగా కాల్పులను నిలిపివేసి కాల్పుల విరమణ జరిపేందుకు మండలి కోరటం వలన ఆరుదుగా జరిగే విషయమని దౌత్యవర్గాలు అంటున్నారు.

సుదీర్ఘంగా మండలి సభ్యులు విడివిడిగా సంప్రదింపులు జరిపిన పిమ్మట అమోదించిన ఈ తీర్మానంవలన, ఏ పక్షమైనా ఈ తీర్మానాన్ని అంగీకరించని పక్షంలో ఆ దేశంపై వివిధ ఆంక్షలు విధించే అవకాశం సమితికి లభిస్తుంది.

ఈ నిబంధనలను అమలుజరపటం ఎంత వరకు సమంజసం అని అనేకమంది దౌత్య ప్రతినిధులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

యుద్ధక్రియకి తోడ్పడేందుకు రాష్ట్రవ్యాప్తంగ డాక్టర్ల సంసిద్ధత

నర్సులు. ఎం.బి.బి.ఎస్. విద్యార్థులుకూడా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 21:

రాష్ట్రం నలుమూలలనుంచీ హైదరాబాద్‌లు. నర్సులు, ఎం బి బి ఎస్ ఆఖరు సంవత్సరం విద్యార్థులు అనేక మంది నేటి అత్యవసర పరిస్థితిలో ఎక్కడైనా పని చేయడానికి తమ సంసిద్ధతను వైద్యశాఖ డైరెక్టర్‌కు తెలియజేస్తున్నారు

ఇంతవరకు బందుగురు సివిల్ సర్జన్‌లు ఎక్కడైనా పని చేయడానికి సంసిద్ధతను తెలిపారు. వీరిలో డాక్టర్ దయానందరావు, డాక్టర్ బాజి, డాక్టర్ శంకరరావు ఉన్నారు. తక్కిన ఇద్దరూ విశాఖపట్టణానికి చెందిన వారు. 21 మంది అసిస్టెంట్ సివిల్ సర్జన్‌లు. రాజధానిలోని అనేక మంది హౌస్ సర్జన్‌లు, ఆఖరు సంవత్సరం ఎం. బి. బి. ఎస్. విద్యార్థులు కూడా తమ సంసిద్ధతను తెలిపారు.

తమ సంఘ సభ్యుల సేవలను పూర్తిగా వినియోగించుకొన వచ్చునని ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్జన్స్ సంఘం ప్రభుత్వానికి తెలియజేసింది.

గాంధీవైద్య కళాశాలలో జరిగిన సమావేశంలో వైద్యులు, నర్సులు విద్యార్థులు స్వచ్ఛందంగా తమ సేవలను ప్రభుత్వాధీనం చేస్తూ తీర్మానం చేశారని యీ సంఘ కార్యదర్శి డాక్టర్ పి. తిరుమలరావు చెప్పారు. ఈ విధంగా సంసిద్ధతను తెలియజేసినవారిని ఆయన అభినందించారు.

ఈ సమావేశం ఆమోదించిన తీర్మానాలను ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌కు, కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ సుశీలానయ్యర్‌కు, రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి పంపారు.

మోటారు యజమానుల సంసిద్ధత

దేశరక్షణ కృషిలో ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతును ఆంధ్రప్రదేశ్ మోటార్ యూనియన్‌ల కాంగ్రెస్ తెలియజేసింది. ప్రభుత్వం కోరినప్పుడు తమ శకటాలన్నిటినీ ప్రభుత్వానికి అప్పగించే విధంగా సంఘ సభ్యులకు తెలియజేశారు.

కర్నూలు వైద్యకళాశాల విద్యార్థులు రక్షణ నిధికి రు 2762 ల చెక్కును మొన్న ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డికి ఇచ్చారు. శ్రీ చెన్నారెడ్డి మాట్లాడిన సభలోమరో రు. 200 విరాళాలు వసూలు అయ్యాయి.

కర్నూలులోని ముస్లింలు రక్షణనిధికి రు. 1722 ల చెక్కును ముఖ్యమంత్రికి పంపారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి హెచ్చరిక

రాష్ట్రహైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వ్యాసరాయణరాజు న్యాయకళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం జరుపుతూ, చైనా బెదిరింపు ధోరణి ఎంతో మెలకువగా వ్యవహరించాలని విద్యార్థులను హెచ్చరించారు.

దురాక్రమణ ఎక్కడినుంచి జరిగినా, దురాక్రమణదారుఎంత శక్తివంతుడైనా భారత ప్రజలు తమ సర్వస్వాన్నిఒడ్డి ప్రతిఘటిస్తారన్నారు.

ఈ సభకు శ్రీ జి. సి. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

విద్యార్థి సంఘ సంపాదకుడు శ్రీ అనంత నారాయణ స్వాగతం చెప్పారు.

బార్ కౌన్సిల్ పరీక్షలను, ఒక సంవత్సరం అప్రెంటిస్‌షిప్‌ను రద్దు చేయాలని సంఘ అధ్యక్షుడు శ్రీ శివన్న కోరారు. రక్షణ నిధికి విద్యార్థులు రు 500 ఇచ్చారు.

ప్రతిఒక్కరు పొదవుగావుండ కోరుకొంటారు
బాడుగ్గా వుండండి
శాస్త్రీయమైన రహస్య పద్ధతులలో "ఎత్తు పెంచుకోవచ్చునని స్త్రీపురుషదేహములేమి వెం రు. 8—50 వి.పి.పి. ఖర్చు రు.1—50.
ఉజ్వల భవిష్యత్తుకై 14 భాషలు
జర్మన్, జపాన్, అరబిక్, ఫ్రెంచి, రష్యన్ వగైరా 14 భాషలు స్వయంగానేర్చుకోవచ్చు ధర రు 9/—వి. పి. పి. ఖర్చు రు. 2/—
M/s GEMINI BOOKS (PD.9
P. Box 1607, Delhi-6

కావలెను
రూ. 100/— ధరాలు కట్టగలిగి మేర్చి యిచ్చువారు కావలెను. విదేశములకు స్వయముగా వచ్చి కలుసుకొనవలెను.
M/s. నిమ్మగడ్డ వెంకట కృష్ణారావు అండ్ సన్సు,
శివచౌక పాపయ్యగారి వీధి,
గాంధీనగరం— విజయవాడ-3

ఎలాంటి గడ్డానికైనా
ఏ బ్లేడుతోనైనా
ఏ బ్రష్‌తోనైనా
కేరళ షేవింగ్ సోప్‌తో
మీరు చాలా బాగా గడ్డం చేసుకోవచ్చు
(స్టిక్స్ & బౌల్స్)
కేరళ సోప్స్ & ఆయిల్స్ లిమిటెడ్
తాడ్ ఇన్‌స్టిట్యూట్ రోడ్, కాలికట్-11 (కేరళ ప్రభుత్వ సంస్థ)

"నాకూ ప్రమోషనే! ఇప్పుడు నేను సూపరింటెండెంట్‌కు సహాయపడుతున్నాను"

హెర్క్యులిస్
సైకిల్‌కంటె ఎక్కువైనది—
జీవితకాలపు నేస్తము
HERCULES BRAND INSIDER

ప్రవృద్ధి ప్రమోషనులకు తగిన అర్హులే వారు. హెర్క్యులిస్ దాన్ స్వంతదారుడుకూడా ఇన్ని సంవత్సరాలు క్రమకోర్చి పనిచేసినందుకు. మీరు హెర్క్యులిస్ కొన్నారంటే అది మీ నిత్యజీవితపు భాగస్వామి అయిపోతుంది. ఏళ్లు గడిచిపోతూన్న కొద్దీ జీవితంలో పరిస్థితులు మారిపోతాయి.... ఉద్యోగంలో అభివృద్ధులు లభిస్తాయి... మీ పిల్లలు పెరిగి పెద్దవారౌతారు పెళ్లి చేసుకొని వేరేచోట కాపురం పెడతారు. కాని మీ హెర్క్యులిస్ ఎప్పుడూ మీదగ్గరే మంచి పరిస్థితులలోనే ఉంటుంది.

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు, మద్రాసు-53.

JWT/TIC/H/2461

ప్రొపయిటర్లు: ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంటు ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాస్.

త్వరలో!
మన దేశంలో ప్రతి పౌరుడూ ఒక వీరుడే!
మధు పిక్చర్స్
జ్వాలాద్వీప రహస్యం
ధర్మకర్తృత్వం: B. విఠలాచార్య నిర్మాత: మల్లిఖార్జునరావు
REVATHI
నవయుగ

భారతి

భారతి సంస్థాపక శాఖల సబ్ ఎడిటర్ పదోన్నతికు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము

సాహిత్యంలోనూ ఆధునిక సాంఘిక శాస్త్రాలలోనూ బాగా ప్రవేశం ఉన్న యువకులే దరఖాస్తులు పెట్టుకోవలెను పత్రికా వ్యాసంగంలో పూర్వానుభవం ఉండే మంచిది

తమ విద్యార్హతలను పూర్వానుభవమును తెలపుచూ ఈనెల 30వ తేదీ లోపల దరఖాస్తులు మాకు చేరునట్లు పంపవలెను

దరఖాస్తులను గురించి ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు జరపబడవు

నెం 7, తంబుచెట్టి వీధి, మద్రాసు 1

జనరల్ మేనేజరు
భారతి.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar, Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone Vijayawada 2667 2660.